


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 17-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 136 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఉగ్రవాద పోరుకు
## అఖిలపక్షాల మద్దతు



న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై పోరులో భద్రతా బలగాలకు విపక్ష పార్టీలు సంఘీభావం తెలిపాయి. దేశ సమైక్యత, సమగ్రతకు కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని ప్రతినబూనాయి. పుల్వామాలో ఉగ్రవాద దాడి నేపథ్యంలో శనివారం నాడిక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఉగ్రవాదంపై పోరును సమష్టిగా ఎదుర్కొంటామంటూ తీర్మానం చేశారు. 'పుల్వామాలో ఈనెల 14న 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను బలిగొన్న ఉగ్రదాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. దేశ ప్రజలందరితో కలిసి బాధిత కుటుంబాకు అండగా నిలుస్తాం. సరిహద్దు కావల నుంచి అందుతున్న ఉగ్రవాద మద్దతుతో సహా ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా దానిని సమష్టిగా వ్యతిరేకిస్తున్నాం' అని ఆ తీర్మానం పేర్కొంది. గత మూడు దశాబ్దాలుగా సీమాంతర ఉగ్రవాదం బెడదను ఇండియా ఎదుర్కొంటోందని, సరిహద్దు కావల ఉన్న బలగాలు తరువాయి 2లో..

### సీఎంబాబును విమర్శించే
## హక్కు మోదీకి లేదు

- తిరుపతి వెంకన్న సాక్షిగా శుష్కవాగ్దానాలు
- రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు
- శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన నాయుడు




విశాఖపట్నం: రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే హక్కు ప్రధాని నరేంద్ర మోదీకి లేదని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన నాయుడు విమర్శించారు. ఆదివారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరువాయి 2లో..

# మిత్రద్రోహి గంటా

- గంటా లక్ష్యం ముఖ్యమంత్రి కుర్చీ
- విశాఖ విమానాశ్రయంలో అవంతికి ఘన స్వాగతం
- నా జోలికి రావద్దు.. గంటాపై అవంతి విమర్శ!



విశాఖపట్నం: నాటి స్నేహితుడు.. రాజకీయ మిత్రుడు గంటా శ్రీనివాస రావు పై తాజాగా వైసిపిలో చేరిన అవంతి శ్రీనివాస రావు తీవ్ర స్థాయిలో విరుచుకుడ్డారు. గంటా లక్ష్యం ముఖ్యమంత్రి సీటు అని వ్యాఖ్యానించారు. మంత్రి గంటాపై సహచర మంత్రి అయ్యన్న పాత్రుడు చెబుతారని.. గంటాపై సిగ్ కేసు వేశారంటే ఆయన పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు.

చంద్రబాబు విలువల గురించా.. టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తాను కృతజ్ఞతలు చెప్పుకోవాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి అని అన్నారు. ఇక నుం చి వైఎస్సార్ సీపీ గెలుపునకు క ృషి చేస్తానని ఆయన తెలిపారు. విలువల గురించి చంద్రబాబు నాయుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నమ్మించి మోసం చేయడం ఆయనకు అలవాటేనని, స్వార్థ రాజకీయాల కోసం తాను పార్టీ మారలేదని అన్నారు. చంద్రబాబును ఎన్నడూ ఎంపీ సీటు అడగలేదని అవంతి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తాను భీమిలీ అసెంబ్లీ సీటు అడిగితే ఎంపీగా ఎందుకు పంపించారో చెప్పాలని డిమాండ్ చేశారు. మోసంలో గంటాకు బాబు ఆదర్శం.. చంద్రబాబు తనకు రోల్ మోడల్ అని చెప్పుకునే మంత్రి గంటా శ్రీనివాసరావు మాటలు వాస్తవమేనని అవంతి శ్రీనివాస్ తరువాయి 4లో..



### అమరవీరుల త్యాగాలను
## జాతి మరువదు

**జవాన్ల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వ సహాయం**

అమరావతి: పుల్వామా ఉగ్రదాడి ఘటన బాధాకరమని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తరువాయి 2లో..

## కన్నతండ్రికి కడసారి కన్నీటి సెల్యూట్



డెహ్రాడూన్: జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల పార్థివ దేహాలు స్వస్థలానికి చేరుకుంటున్నాయి. ముష్కరుల చేతిలో బలైన వీర జవాన్లకు యావత్ దేశం కన్నీటి వీడ్కోలు పలుకుతోంది. కుటుంబ సభ్యులు, బంధువుల అశ్రు నయనాల మధ్య అమర జవాన్లకు వారి వారి స్వస్థలాల్లో అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు.

డెహ్రాడూన్‌కు చేరుకున్న సీఆర్పీఎఫ్ తరువాయి 2లో..

## సంక్షేమ పథకాలే టీడీపీ ప్రచారాస్త్రాలు

**అభ్యర్థుల ఎంపికలో సమర్థత, పనితీరుకే ప్రాధాన్యం .. పొలిట్‌బ్యూరో సమావేశంలో సీఎం నిర్ణయం**

అమరావతి: సార్వత్రిక ఎన్నికల కోసం నేటినుంచే ప్రచారాన్ని ప్రారంభిస్తామని ఏపీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రకటనకు ముందే కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. అభ్యర్థుల ఎంపికలో సమర్థత, పనితీరుకే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. అమరావతిలో తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ రాజకీయాలపై నేతలు చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో పొత్తులపై సమీక్షించారు. తెలంగాణలో తరువాయి 2లో..

## వైఎస్ఆర్ సీపీ బీసీ గర్జనకు ఏర్పాట్లు పూర్తి

-- వార్త 7వ పేజీలో

### వైఎస్సార్ సీపీలోకి
## రాంపుల్లారెడ్డి సోదరులు

**టీడీపీకి గట్టి షాక్ .. పెరుగుతున్న వలసల జోరు**



హైదరాబాద్ : ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీకి షాక్ మీద షాక్ తగులుతోంది. తాజాగా కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆళ్లగడ్డ టీడీపీ నేతలు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో శనివారం ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాంపుల్లారెడ్డి సోదరులు కలిశారు. రాంపుల్లారెడ్డి సోదరులకు వైఎస్ జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం రాంపుల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ నాయకత్వంలో ఓ సైనికుడిగా పని చేయడానికి తరువాయి 2లో..

## లాండ్ ఎలియనేషన్ ప్రతిపాదనలను సత్వరమే సమర్పించాలి

**విశాఖ జిల్లా కలక్టర్ కె.భాస్కర్**



విశాఖపట్నం: జిల్లాలో వివిధ ప్రాజెక్టులు, నేషనల్ హైవే, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వివిధ శాఖలకు సంబంధించిన అవసరాల నిమిత్తం తీసుకున్న భూములకు సత్వరమే ఎలియనేషన్ ప్రతిపాదనలను పంపాలని జిల్లా కలెక్టర్ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలక్టరు ఈ విషయముపై వివిధ శాఖాధికారులు మరియు రెవెన్యూ అధికారులతో కలక్టరేట్ సమావేశమందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టరు ఇరిగేషన్, నేషనల్ హైవే, ఎపిఇపిడిసిఎల్, వియంఆర్డిఎ, జివియంసి, ఎపిఐఐసి, బిసి కార్పొరేషన్, ఎక్సైజ్, పోలీసు, రోడ్లు భవనాలు తదితర శాఖలు వివిధ అవసరాల నిమిత్తం తీసుకున్న భూములకు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలను సత్వరమే సమర్పించాలన్నారు. శాఖల వారీగా తరువాయి 2లో..




## తెలంగాణలో మరో రెండు కొత్త జిల్లాలు

**33కు చేరిన జిల్లాల సంఖ్య**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తూ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు తెలంగాణలో 31 జిల్లాలు ఉండగా తాజాగా నారాయణపేట, ములుగు జిల్లాలను ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 33కు చేరింది.

రెండు జిల్లాల ఏర్పాటుకు సంబంధించి 2018 డిసెంబరు 31న ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేశారు. వాటిపై అభ్యంతరాలు, వినతులు స్వీకరించారు. వాటన్నింటి ఆధారంగా 11 మండలాలతో నారాయణపేట జిల్లా, 9 తరువాయి 2లో..



# సిఎం సభకు అశోక్ గైర్హాజరుపై అనుమానాలు

## వైయస్సాఆర్ నేత మజ్జిశ్రీను



మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను)

విజయనగరం : నిధులులేని, టెండర్లు ప్రక్రియ పూర్తికాని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంపై ప్రజలకు గల అనేక సందేహాలుకు సమాధానం చెప్పాల్సిన భాద్యత కలిగిన మాజీ కేంద్రమంత్రి విమానయాన శాఖామంత్రి, పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు ఎయిర్ పోర్టు శంఖుస్థాపనకు గైర్హాజరు కావడంలో గల ఆంతర్యాన్ని జిల్లా ప్రజలకు తెలపాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను) డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మరో 60రోజులలో ఎన్నికలు, రెండురోజులలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వెలువడునున్న పరిస్థితులలో ఆదరా బాదరాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమానాశ్రయంకు శంఖుస్థాపనచేసి జిల్లా దశ మారుస్తానని ప్రకటిస్తే జిల్లా దశమార్చడం ఇష్టంలేక తన నియోజకవర్గంలో జరిగే పెద్ద కార్యక్రమంలో అశోక్ పాల్గొనలేదా అని ఆయన వ్యంగంగా అన్నారు.విమానాశ్రయం తన మానస పుత్రికగా చెప్పుకొనే అశోక్ గజపతిరాజు గైర్హాజరు పలు అనుమానాలకు దారి తీస్తుందని శ్రీని వాసరావు అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులుగా ఉన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైసిపిలో చేరే ముందు తన పార్లమెంటు సభ్యత్వానికి, పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీ నామాచేస్తే శ్రీనివాసరావును పార్టీ ఫిరాయింపుదారుగా చంద్రబాబునాయుడు అనే ముందు తన ప్రక్కన కూర్చున్న మంత్రి సుజయకృష్ణరంగారావు ఏపార్టీ నుండి తనవద్దకు వచ్చారో ముఖ్యమంత్రికి తెలియదా అని ఆయన నిలదీశారు.మా జిల్లా వెనుకబడిన ప్రాంతం కావచ్చుగాని మా ఆలోచలను మాత్రం వెనుకబడలేదని అర్ధం పర్ధంలేని మాటలు ప్రజలు గ్రహిస్తున్నారని చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. వైకాపా నాయకులలకు అవినీతి వారసత్వంగా వచ్చిందని మంత్రి సుజయకృష్ణరంగారావు మాట్లాడడం గురివింద గింజ సామెతను గుర్తుకు తెస్తుందని శ్రీనివాసరావు పేర్కొంటు మంత్రి తన ఇలాఖాలో జరుగుతున్న అవినీతి; అక్రమాలు సంగతేమిటని ప్రశ్నించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారామని చెప్పుకుంటున్న సుజయకృష్ణరంగారావు తన నియోజక వర్గంలో కాలువ పనులకు శంఖుస్థాపనలు, బోర్లు ప్రారంబోత్సవాలు చేయడం అభివృద్ధా అని ఆయన వ్యంగంగా అన్నారు.రామభద్రపురం మండలంలోని సీతారాం పురం ఎస్సీలకు నిన్న మంత్రి భూములు పట్టాలు ఇచ్చారని ఆపట్టాలు ఇచ్చిన భూములు ఎస్సీల అధీనంలో ఉన్నాయా , ఎస్సీలు సాగు చేస్తున్నారా అని ప్రశ్నించారు.

# వీధి కుక్కల దాడిలో 6 గొర్రెలు మృతి



అమ్మపేట గ్రామంలో మృతి చెందిన గొర్రెలు

గొలుగొండ : మండలంలోని అమ్మపేట గ్రామంలో శనివారం వీధి కుక్కలు గొర్రెలమంద పై దాడి చేయడంతో ఆరు గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన నక్క కళ్యాణం అనే రైతు గొర్రెల మందను మేపు తున్నాడు. గొర్రెల మందపై శనివారం ఉదయం 10 గంటల సమయంలో సుమారు 10 కుక్కలు గొర్రెల పై దాడి చేసి గాయపరిచాయని కళ్యాణ్ తెలిపాడు. ఈ దాడిలో గాయపడిన 6 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన తెలిపారు. వాటి విలువ సుమారు 30 వేల రూపాయల వరకు ఉంటుం దని ఆవేదనతో తెలియజేశాడు. గ్రామంలో వీధి కుక్కల దాడుల్లో మను షులు కూడా గాయాల పాలైన సంఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగు తున్నాయని, అదుపు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవా లని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# 400 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి వాహనంతో కేడిపేట పోలీసులు

గొలుగొండ : 400 కేజీల గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నామని కేడిపేట ఎస్సై రమేష్ తెలిపారు. శనివారం కేడిపేట అల్లూరి పార్కు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిస్సా రిజిస్ట్రేషన్‌తో ఉన్న వ్యాన్‌ను తనిఖీ చేశామన్నారు. ఈ వ్యాన్‌లో గంజాయి పట్టుబడిందన్నారు. దీంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సిఖంద్‌సింగ్(40), బీహార్ రాష్ట్రానికి చెందిన అవద కిశోర్‌భారతి(40), అశోక్‌యాదవ్(40)లను అదుపులో తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.6110 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.8లక్షలు ఉంటుందని ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్సైలు అప్పారావ, రమణ, హెచ్‌సి రమణరావు, గణేష్ ఉన్నారు.

# "కాగుపాటి కవితాకిరణాలు " పుస్తకావిష్కరణ



విజయనగరం: సమాజ హితాన్ని కోరుకునేదే సాహిత్యము అని ప్రముఖ వైద్యులు డాక్టర్ గేదెల తిరుపతిరావు అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో జరిగిన సభలో రచయిత కాగుపాటి నారాయణమూర్తి రాసిన " కాగుపాటి కవితాకిరణాలు " పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ సమకాలీన సమాజానికి సంబంధించిన అన్ని రకాల అంశాలపై రాసిన మినీకవితలు బాగున్నాయని అభినందించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణలు రచయితకు మినీ కవితా వాచస్పతి పురస్కారాన్ని ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా నాలుగెస్సులరాజు వ్యవహరించారు. ఈ సమావేశంలో జి ఎస్ టి డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ సి.హెచ్. కొండమ్మ, సమితి ఉపాధ్యక్షులు క్రొవ్విడి శారదా ప్రసాద్, వెలమల శ్రీనివాసరావు, సలహాదారు సుభద్రాదేవి, గురజాడ ఇందిర, చివుకుల శ్రీలక్ష్మి, భైరవభట్ల నరసింహం, ఆదిత్య, వివిఎపి కిషోర్‌కుమార్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో అగ్గిపెట్టెలు నిషేధం - ఎఫ్‌బిఓ కుమార్

చీడికాడ : అడవిలో అగ్గిపెట్లు పట్టుకుని వెళ్తే చర్యలు తీసుకుంటామని కోనాం ఫారెస్ట్ బిట్ అధికారి శివకుమార్ హెచ్చరించారు. ఆయన కోనాంలో గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైతే చాలు పచ్చని అడవి అగ్గికి దహనం అవుతుందన్నారు. అగ్ని భారీ నుంచి అడవిని రక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. అడవిపై ఆదారపడి జీవించే గిరిజనులు అడవిలోకి వెళ్లే సమయంలో అగ్గిపెట్లు పట్టుకుని వెళ్లరాదని, చుట్ట, బీడీ కాల్చరాదని, బొగ్గులు కాల్చ రాదని ఆయన సూచించారు. అడవుల పరిరక్షణకు అటవీశాఖకు సహకరించి అడవులను రక్షించే బాధ్యత ప్రతీ ఒక్క గిరిజనుడిపై వుందన్నారు. అటవీ ప్రాంతంలో ఎవరైనా చుట్టు, బీడీ, సిగిరెట్ వెళిగిస్తే నిరోధించేందుకు వీఎస్ఎస్ సభ్యులు, గిరిజనులు, పౌరులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఏబిఓ శ్రీరాంమూర్తి, వీఎస్ఎస్.సభ్యులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధే టీడీపీ ధ్యేయం

చీడికాడ : రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని చుక్కపల్లి, చెట్టుపల్లి, జి.కొత్తపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న పంచాయితీ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల్లో వ్యక్తిగత, మౌలిక సామాజిక అభివృద్ధికి కోట్లాది రూపా యలు వెచ్చిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, ఎంపీపీ కళావతి, జలాశయ ఛైర్మన్ ముసలి నాయుడు, పార్టీ అధ్యక్షుడు కొండబాబు, యూత్ లీడర్‌లు సూర్యనారాయణ, శివ కుమార్‌తోతో పాటు కార్యకర్తలు, అభిమానులు .పాల్గొన్నారు.

## సంగీత కళాశాలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

విజయనగరం :మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కచేరీ హాల్, తరగతి గదులు, వేదిక, చూసి తరుచూ కళాశాలలో కార్యక్రమాలు జరగాలని ఆదేశించారు. తరగతి గదుల్లో టైల్స్ వేసేందుకు ప్రతిపాదనలు వెంటనే పంపించాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ హరిజవహర్‌లాల్‌తో పాటు టూరిజం అధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధా పరశురామ్ తదితర అధికారలు ఉన్నారు.

# ప్రతిపక్ష పార్టీ కుట్రలను తిప్పికొట్టండి

## పార్టీ శ్రేణులకు సూచించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు మహంతి



విజయనగరం : అభివృద్ధిని అడ్డుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకుల కుట్రలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో విజయనగరం నియోజకవర్గ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ నాలుగేళ్లలోనే 98 శాతం మేనిఫెస్టో హామీలను అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా మున్ముందు జరగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చారిత్రక అవసరమన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందజేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మేపరిస్థితి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో అశోక్ గజపతిరాజు నాయకత్వంలో పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దల నర్సింగరావు, రాష్ట్రకార్యదర్శి ఎస్ఎన్ఎంరాజు, ఎఎంసి ఛైర్మన్ సైలాడ త్రినాథ్, తెలుగుయువత అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, జడ్పీటీసీ తుంపల్లి రమణ, పార్టీ నాయకులు విజ్జపు ప్రసాద్, మన్యాల కృష్ణ, కెంగువ శ్రీను, గంటా పోలినాయుడు, తోలాపి మోహనరావు, పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## లాండ్ ఎలియనేషన్ ప్రతిపాదనలను సత్వరమే సమర్పించాలి

పొందిన భూములు చెల్లించవలసిన సొమ్ము వివరాలపై చర్చించారు. ఇప్పటివరకు ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. సంబందిత ఆర్ డిఒలు, భూ సేకరణ అధికారులు, తహశీల్దార్లు, ఈ విషయంపై శ్రద్ధవహించి ఆయా శాఖల అధికార్లు , ఇంజనీర్లతో సంప్రదిస్తూ ల్యాండ్ అలియనేషన్ ప్రతి పాదనలు సత్వరమే పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ రికార్డులలో సంబంధిత అధికారులు వారి శాఖల పేరుమీద భూములు బదిలీ అయ్యేలా చుసుకోవా లన్నారు. ఈ విషయము పై అధికార్లు నిర్దిష్ట సమయంలోపు పనులను పూర్తిగావించాలన్నారు. లేనిచో ఆయా భూములను వెనక్కి తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.. ఇ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ విషయంలో అధికారులతో సంప్రదిస్తూ త్వరితగతిన ప్రతిపాదనలు వచ్చేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన, ఎజెసి,డిఆర్ ఒ, ఆర్ డిఒ అనకాపల్లి, ఎస్డిసిలు, వివిధ శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఉగ్రవాద పీచమణిచేందుకు సమష్టి పోరుకు తీర్మానం..

ఇండియాలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో ఇప్పుడు చాలా చురుకుగా వ్యవహరిస్తున్నాయని ఆ తీర్మానం అక్షేపించింది. 'ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో ఇండియా దృఢ చిత్తంతో వ్యవహరిస్తుంది. ఉగ్రవాదంపై పోరులో మన భద్రతా బలగాలకు సమష్టిగా ఈరోజు సంఘీభావం తెలుపుతున్నాం. దేశ ఐక్యత, సమగ్రతకు కట్టుబడి ఉంటాం' అని ఆ తీర్మానం స్పష్టం చేసింది.

## సీఎం బాబును విమర్శించే హక్కు మోదీకి లేదు

రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తిరుపతి వెంకన్న సాక్షిగా శుష్క వాగ్దానాలు పలికిన నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకుండా కాలం గడిపి ఈనాడు గుంటూరు సభలో చంద్రబాబు నాయుడును అవినీతిపరుడని విమర్శిస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం ఆనాడు ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతునిచ్చి తెలుగుదేశం పార్టీ సారథ్యంలోని నారా చంద్రబాబు నాయుడు అధికారంలోనికి రావడానికి సంకల్పం చేస్తే ఇంతవరకు విభజన జరిగిన రాష్ట్రానికి ఇంతవరకు న్యాయం చేయకపోగా గుంటూరు సభలో రాష్ట్రానికి చేకూర్చిన ప్రయోజనాలను తెలియపరచకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబును విమర్శిస్తున్నారని రాష్ట్రానికి ద్రోహం చేసిన నరేంద్ర మోదీకి ఏ విధంగా రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు ఉందని రాష్ట్రానికి, దేశానికి ద్రోహం చేసిన మిమ్ములను రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్పేలా ఢిల్లీలో దీక్ష చేపడుతున్నామని ఆ దీక్ష ద్వారా దేశ ప్రజలకు మీరు చేస్తున్న అన్యాయాలను తెలియపరుస్తామని ఈ దీక్షను అడ్డుకోవాలని చూస్తున్న మిమ్ములను దేశ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజులలో వారే మీకు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## వైఎస్సార్ సీపీలోకి రాంపుల్లారెడ్డి సోదరులు

తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. తమ కార్యకర్తలు కూడా తమబాటలోనే నడుస్తారని చెప్పారు. ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ కోసం పనిచేస్తామని, గంగుల కుటుంబంతో తమకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని రాంపుల్లారెడ్డి తెలిపారు. టీడీపీలో అవినీతి రాజ్యమేలుతోందని రాంపుల్లారెడ్డి విమర్శించారు.

## కన్నతండ్రికి కడసారి కన్నీటి సెల్యూట్

ఏఎస్ఐ మోహన్‌లాల్ పార్థివ దేహాన్ని చూసి ఆయన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తండ్రి మృతదేహానికి మోహన్‌లాల్ కుమార్తె కడసారిగా సెల్యూట్ చేసింది. కన్నీటిని దిగమింగుకుని ఆమె సెల్యూట్ చేసిన తీరు అక్కడివారిని కలిచివేసింది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్, ఇతర అధికారులు, రాజకీయ పార్టీల నేతలు మోహన్‌లాల్‌కు నివాళులర్పించారు. ఉత్తరప్రదేశ్‌లోని తిర్వా కన్నౌజ్ ప్రాంతంలో జవాను ప్రదీప్ కుమార్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. వేల సంఖ్యలో స్థానికులు ఈ అంతిమ యాత్రలో పాల్గొని ప్రదీప్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. బిహార్‌లో సీఆర్పీఎఫ్ జవాన్లు రతక్ కుమార్ ఠాకూర్, సంజయ్ కుమార్ సిన్హా పార్థివ దేహాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నివాళులర్పించారు.

## అమరవీరుల త్యాగాలను జాతి మరువదు

అణిచివేయడంలో భారత ప్రభుత్వం తీసుకునే ఎలాంటి చర్యలకైనా ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరకుండా కేంద్ర, రాష్ట్రాలు పటిష్ట వ్యూహాన్ని అనుసరించాలని సీఎం సూచించారు. అమరుల త్యాగాలను జాతి ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. జవాన్ల కుటుంబాలకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వీర జవాన్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రభుత్వం నుంచి ఒక్కో అమర జవాన్ కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున సహాయం ప్రకటిస్తున్నామని సీఎం తెలిపారు.

## తెలంగాణలో మరో రెండు కొత్త జిల్లాలు

మండలాలతో ములుగు జిల్లా ఏర్పాటుకు శనివారం రెవెన్యూ శాఖ తుది నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక కొత్త జిల్లాలు ఉనికిలోకి వస్తాయి. రెండు కొత్త జిల్లాలకు కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఇతర అధికారులను నియమించాల్సి ఉంది.

**నారాయణపేట జిల్లాలో మండలాలు:** నారాయణపేట, దామరగిద్ద, మరికల్, కోస్గి, ధన్వాడ, నర్వ, మద్దూర్, ఊట్కూర్, మక్తల్, మాగనూర్, కృష్ణా.

**ములుగు జిల్లాలో మండలాలు:** ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, మంగపేట, వాజీడు, తాడ్వాయి(సమ్మక్క-సారక్క), ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, వెంకటాపురం

## సంక్షేమ పథకాలే టీడీపీ ప్రచారాస్త్రాలు

లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమాలోచనలు జరిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లే అంశంపై సమీక్షించారు. నేతల వలసలు, చేరికపై కూడా చర్చించారు. భేటీ అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ ప్రచారాస్త్రాలని సోమిరెడ్డి పేర్కొన్నారు. తెదేపాకు ప్రజల మద్దతు చాలా బాగుందన్నారు. సీట్ల సర్దుబాటులో విబేధాల వల్లే కొందరు పార్టీని వీడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు తెదేపాను వీడిన నాయకులు నష్టపోతారని పేర్కొన్నారు. అవసరం తీరాక పార్టీని వీడిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారని విమర్శించారు. కులం పేరుతో కొందరు తెదేపాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఎన్నికల ప్రణాళికను సిద్ధం చేసేందుకు కమిటీ ఏర్పాటు చేస్తామని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కోసం మేనిఫెస్టో కమిటీ పనిచేస్తుందని వివరించారు. రైతులకు మరింత సాయం చేసేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. తెలంగాణలో ఎంపీ అభ్యర్థుల ప్రకటన బాధ్యతను ఆ రాష్ట్ర కమిటీకే అప్పగించినట్లు వెల్లడించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని రావుల చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఎంపీ స్థానాలను అధికంగా గెలుచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మోదీ, కేసీఆర్, జగన్ ఒకే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఆరోపించారు.

ఉగ్రదాడి ఘటనపై విచారం..

పుల్వామా ఉగ్రదాడి ఘటనపై పొలిట్‌బ్యూరో తీవ్ర విచారం వ్యక్తం చేసింది. వీర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని నేతలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

# ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



రావులపాలెం:ఉగ్రదాడిని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తూ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎమ్‌పిపి కోట చెల్లయ్య, గొల్లపల్లి డేవిడ్‌రాజు, చల్లా ప్రభాకరరావు, అప్పారి విజయకుమార్, దొమ్మేటి అర్జునరావు, తమ్మన శ్రీనివాస్, ముత్యాల వీరభద్రరావు, గొలుగూరి మునిరెడ్డి, మార్గన గంగాధర్, కోనాల రాజు, పెదపూడి శ్రీనివాస్, కొండేపూడి రామకృష్ణ, బొక్కా లోకేష్, దంగేటి సుబ్రహ్మణ్యం, మల్లిడి రామిరెడ్డి, పడాల పరమేశ్వరరెడ్డి, చప్పిడి వరప్రసాద్, కముజు సత్యనారాయణ, కట్ట రామకృష్ణ, మేకా అబ్బు, కొవ్వూరి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నివాళి

## రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెం: దేశ సరిహద్దుల్లో సీఆర్‌పిఎఫ్ జవాన్లపై జరిగిన దాడికి పాకిస్తాన్ ముష్కరులే ప్రధాన కారకులని, అటువంటి వారిని ప్రాణాలతో వదిలిపెట్టకూడదని, వీర సైనికుల కుటుంబాలకు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్, 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. శనివారం ఉదయం 37వ వార్డులో గల ఇందిరానగర్-3 తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వార్డు కమిటీ సమావేశం జరిగినది .ఈ సమావేశమునకు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు అద్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు .అనంతరం పుల్వామా ఉగ్ర దాడిలో చనిపోయిన వీర జవాన్లకు సంతాపం ప్రకటించారు .అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ వార్డులో ప్రజలు అందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని తెలియజేసారు . వార్డులో గల మహిళలు అందరు మహిళా సంఘాల ద్వారా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పసుపు -కుంకుమ ద్వారా అందజేసిన రూ. 10,000 /-రూపాయలతో స్వయం ఉపాధి కొరకు ప్రయత్నించాలని ప్రభుత్వం నుండి మనకు సహాయం చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడుకి ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలియజేసారు , వార్డులో గల కార్యకర్తలు సైనికులుగా పనిచేసి మళ్ళీ నారా చంద్రబాబు నాయుడుని మన ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో వార్డు తెలుగు దేశం కార్యకర్తలు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అమర జవాన్లకు ఆశ్రునివాళిగా మానవహారం



నర్సీపట్నం: నర్సీపట్నంలో శనివారం యువ నాయకుడు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం మొబైల్ షాప్ యూనియన్ కలిసి జమ్మూకాశ్మీర్‌లో ఆత్మాహుతి దాడిలో అమరులైన జవాన్లకు అశ్రునివాళిగా శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సీపట్నం పోలీస్‌స్టేషన్ నుండి అబీద్‌సెంటర్ మీదుగా శ్రీకన్య కూడా వరకు నిర్వహించారు. అబీద్‌సెంటర్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి దాడిలో మరణించిన జవాన్ల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉగ్రవాదుల ఫోటోలను చెప్పులతో కొట్టి తగలబెట్టారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఉగ్రవాదులు మన భారతీయ ఉద్యమాలపై చేసిన ఆత్మాహుతి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులు మన దేశాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కొనలేక ఈ విధంగా పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఉగ్రవాద చర్యలను యావత్ భారతదేశంలో కాకుండా ప్రపంచమంతా ఏక తాటిపై ఖండిస్తోందన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్క పౌరులు ప్రశాంతంగా చేస్తున్నారంటే అది దేశ సరిహద్దుల్లో జవాన్ల త్యాగ ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మొబైల్ షాప్ యూనియన్ నాయకులు, షాపు యజమానులు, నర్సీపట్నం ప్రైవేటు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు తలపెట్టిన మూడు రోజుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు

విశాఖపట్నం: వేతన సవరణ, పెన్షన్ అప్గ్రెడేషన్, ఫోర్ జి స్పెక్ట్రమ్ కేటాయింపు వంటి ప్రధానమైన డిమాండ్ల మీద బిఎస్ఎన్ఎల్ సంస్థలోని అన్ని యూనియన్లకు చెందిన సిబ్బంది 18-2-2019 నుండి 20-2-2019 వరకు తలపెట్టిన మూడు రోజుల సమ్మెకు సి.ఐ.టి.యు గ్రేటర్ విశాఖ నగర కమిటీ తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వేతన ఒప్పందం గడువు 31-2-2016తో ముగిసి 2017 జనవరి 1 నుండి కొత్త ఒప్పందం జరగాల్సి ఉంది. గత వేతన ఒప్పందం గడువు ముగిసి రెండు సంవత్సరాల పైన అవుతున్నా కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు నూతన వేతన ఒప్పందం జరిగేటట్లు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై గత సంవత్సరం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చలో పార్లమెంట్‌తో సహ సమ్మెలూ తదితర అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించిన దరిమిలా కేంద్ర సమాచార సహాయమంత్రి 15శాతం ఫిట్మెంట్‌తో వేతన సవరణ చేస్తాం కావున ఆందోళన కార్యక్రమాలు విరమించండని చేసిన విజ్ఞప్తిని మన్నించి ఉద్యోగులు ఆందోళనను విరమించారు.

అయితే కేంద్ర బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చి సంవత్సరం పైగా గడుస్తున్నా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వేతన సవరణ జరిగే దిశలో ఎటువంటి ఆదేశాలు జారీ చేయకుండా నమ్మకద్రోహానికి పాల్పడింది. బిఎస్ఎన్ఎల్‌ను ఏదో ఒక ప్రైవేట్ సంస్థకు అమ్మేసి సిబ్బంది నంతటిని ఇళ్లకు పంపించేసే దుష్ట ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అందువలన కేంద్ర బిజెపి ప్రభుత్వం భేషజాలకు పోకుండా 15శాతం ఫిట్మెంట్‌తో వేతన సవరణ, ఫోర్ జి స్పెక్ట్రమ్ కేటాయింపు వంటి న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. తమ న్యాయమైన కోర్కెల మీద బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె పోరాటానికి కార్మిక వర్గమంతా సంఘీభావం తెలియచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# పార్టీ విజయానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



విశాఖపట్నం : వైస్సార్ కాంగ్రెస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో శనివారం వార్డు అధ్యక్షులు తో నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు తో సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ముక్యంగా ఆదివారం ఏలూరులో జరిగే బీసీ గర్జన కార్యక్రమం విజయవంతం చేయాలని మరియు ఓటరు లిస్టు వెరిఫికషన్,బూత్ కమిటీలు పటిష్టం కోసం ప్రతి ఒక్కరు

కృషి చేయాలని కె కె రాజు కోరారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



నర్సీపట్నం: నర్సీపట్నం మండలం యరకన్నపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశాఖపట్నం అనిల్ నీరుకొండ హస్పిటల్ వారి ఆధ్వర్యములో సుర్ల రామ్మూర్తిమాస్టర్ వారి సహకారముతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనిల్ నీరుకొండ ఆసుపత్రి నుంచి ఎనిమిది మంది ప్రత్యేక వైద్య నిపుణులు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించిన వైద్య శిబిరానికి సుమారు 300 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ యమ్ డి, జనరల్ సర్జర్, ఆర్థోపెడిక్ సర్జన్ (కీళ్ళ వైద్య నిపుణులు), గైనకాలజిస్ట్ (స్త్రీల వైద్య నిపుణులు),అఫాల్మాజిస్ట్ (నేత్ర వైద్య నిపుణులు),పిడియాట్రిస్ట్ (పిల్లల వైద్య నిపుణులు), ఈఎన్‌టి (చెవి, ముక్కు మరియు గొంతు వైద్య నిపుణులు), వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు.అంతేగాక అవసరమైన రోగులను గుర్తించి వారిని ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ జనరల్ డాక్టర్ ప్రదీప్ నాయుడు, జనరల్ సర్జరీ డాక్టర్ వి.నారాయణ, ఈఎన్‌టి డాక్టర్ ఆదిత్య సంతోష్, అప్తమాలజీ డాక్టర్ ఆశారాణి, పీడియాట్రిక్స్ డాక్టర్ మనోజ్ కుమార్, గైనిక్ డాక్టర్ జ్యోతిర్మయ్, పిఆర్ఓ బాలరాజు, త్రినాథ్, సుర్ల రామకృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అప్పన్నకు తొలిపావంచవద్ద పూజలు చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం: సింహగిరిపై కొలువైయున్న శ్రీవరాహాలక్ష్మీ నారసింహ స్వామివారిని కొండ దిగువున గల అప్పన్న తొలిపావంచా వద్ద అప్పన్నని వైసిపి నాయకుడు మాజి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు దర్శించుకుని పూజలు చేశారు. సింహాచలంలో భీమిలి నియోజకవర్గం వైసిపి అభిమానులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. దర్శనాంతరం ముత్తం శెట్టి మాట్లాడుతూ ఆసింహాద్రి వరహాలక్ష్మీనరసింహ స్వామివారి కరుణ కటాక్షం కోరుతూ వైసిపిలో చేరిన మొదటిసారిగా దర్శించుకున్నాం అన్నారు. రావాలి జగన్, కావాలి జగన్ అంటూ మానాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి కోరుతూ ఆ పార్టీలో చేరాం అన్నారు, వైసిపిలో చేరి విశాఖ చేరుకున్న మాకు ఇంత ఘనస్వాగతం లభించటం మాకెంతో ఆనందంగా ఉందన్నారు. మాపై అభిమానంతో భారీగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. అనంతరం భారీ వాహన ర్యాలీతో భీమిలి బయలుదేరి వెళ్లారు.

# పారిశ్రామిక ప్రాంతంలో హోరుగా సాగుతున్న శాంతి ర్యాలీలు




ములగాడ: జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద దాడుల్లో సిఆర్పిఎఫ్ జవాన్లు 44 మంది అమర వీరులకు నివాళులు అర్పిస్తూ దేశ భక్తిని చాటుతూ పారిశ్రామిక ప్రాంతంలో పలు చోట్ల శాంతియుత ర్యాలీ లు చేపట్టారు శనివారం సింధియా ప్రధాన కూడలి వద్ద నేషనల్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ ఎస్సీ యూత్ అధ్యక్షులు అనపర్తి సుదర్శన్ కోఆర్డినేటర్ యు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాని గాంధీ గ్రామ్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని అమర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు అనంతరం విద్యార్థులు అందరూ కలిసి మానవహారం చేసి జవాన్లకు నివాళులు అర్పించారు అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ వీర జవాన్లు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు యు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడులను ఖండిస్తున్నామని మన భారతదేశం అంతా నేషనల్ ఫోరం సోషల్ జస్టిస్ తరపున ప్రతి ఒక్కరు అమరులైన జవాన్లకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వీర జవాన్ల కుటుంబాలకు తోడుగా ఉండాలని కోరారు ఇదే తరహాలో శ్రీహరిపురం ప్రధాన కూడలి వద్ద పెద్దిరెడ్ల నానాజీ దున్న ప్రతాప్ ఆధ్వర్యంలో నివాళులు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా మల్కాపురం శాంతిభద్రతల విభాగం ఎస్సై సురేష్ కుమార్ పాల్గొని నివాళులర్పిస్తూ కొంతసేపు మౌనం పాటించి కొవ్వొత్తులు వెలిగించి జోహార్ జోహార్ అంటూ శాంతియుత ర్యాలీ చేపట్టారు ఇదేవిధంగా కోరమండల్ వాణిజ్య సముదాయం నందు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పివి సురేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నివాళు లర్పిస్తూ దేశభక్తిని చాటుకున్నారు అనంతరం కొవ్వొత్తులు వెలిగించి శ్రీహరిపురం మల్కాపురం శాంతియుత ర్యాలీ లు చేపట్టారు అనంతరం సురేష్ మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ జవాన్లు ఒకేసారి ఎంతమంది వీరమరణం పొందడం చాలా బాధాకర విషయం అని భారతదేశానికి తగిలిన అతిపెద్ద గాయంగా భావిస్తున్నామని ప్రభుత్వం వారి కుటుంబాలకు తోడుగా ఉండాలని ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ ర్యాలీ లో ఎటువంటి ట్రాఫిక్ఇ బ్బందులు కలగకుండా మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు కార్యక్రమంలో మల్కాపురం చీఖీజీ ఎస్ సి మహిళ అధ్యక్షురాలు రౌతు రాధా కొల్లి నూక రెడ్డి మళ్ల ధనలత శంకర్ మహమ్మద్ పివి సురేష్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అఖిల్ దుర్గాప్రసాద్ లతా బాబీ గణేష్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# జి వి ఎం సి ట్రేడ్ యూనియన్ నాయకులతో సమావేశం



విశాఖసిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో శనివారం జి వి ఎం సి ట్రేడ్ యూనియన్ నాయకులు మరియు సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశం కి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ర్ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగుల కు సమ న్యాయం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన రావు గారు,ట్రేడ్ యూనియన్ నాయకులు పద్మ నాభ రాజు,వెంకట నారాయణ,ఎర్రాజి,ట్రేడ్ యూని యన్ సభ్యులు పాల్గొన్నారు.

# టాటా బిజినెస్ క్విజ్ విజేత "గీతం"



సాగర్‌నగర్ : ప్రముఖ కార్పోరేట్ సంస్థ టాటా గ్రూప్ దేశ యువతను నైపుణ్యాలను ప్రోత్సహించడానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన టాటా క్రూసిబుల్ బిజినెస్ క్విజ్ పోటీలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు సత్తాను చాటారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ప్రముఖ విద్యా సంస్థలలో గత 15 సంవత్యారాలుగా ఈ పోటీలను టాటా క్రూసిబుల్ కేంపస్ బిజినెస్ క్విజ్‌గా నిర్వహిస్తున్నారు. విశాఖలో జరిగిన ఈ పోటీలలో వివిధ కళాశాలనుంచి ఆరు జట్లు పాల్గొన్నాయి. ప్రముఖ క్విజ్ మాస్టర్ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో విశాఖలో జరిగిన ఈ క్విజ్ పోటీలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సయ్యద్ సల్మాన్, ఆశిష్ సమర్‌పీత్ ప్రతిభ కనబరిచి ప్రథమ విజేతలుగా నిలిచి రూ. 75వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. అలాగే గీతం విద్యార్థులు జయంత్ ఖతర్, ఎస్.వి.ఎన్.రాజు సభ్యులుగా గల జట్టు తృతీయ స్థానంలో నిలిచింది కార్యక్రమంలో గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం హైదరాబాద్ ప్రాంగణం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివప్రసాద్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.శీలా విజేతలను అభినందించారు.

# ఉగ్రదాడికి నిరసనగా గీతం వైద్య విద్యార్థుల ర్యాలి




సాగర్‌నగర్ : భారత జవాన్ల పై ఉగ్ర దాడిని నిరసనగా గీతం వైద్య కళాశాల విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు అద్యర్యంలో శనివారం భారీ ర్యాలీని నిర్వహించారు. దాదాపు 500 వందల మంది వైద్య విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్న ఈ ర్యాలీని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రకాశ్ బాబు ప్రారంభించారు. ప్రాణాలు కోల్పోయిన అమరజవాన్ల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో గీతం అస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రమ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

యలమంచిలి రూరల్ : రుద్రభూమిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. శ్మశానవాటిక రోడ్డుకు చీకటి పడితే రాకపోకలు సాగించడం కష్టసాధ్యంగా ఉంటోందని పలువురు వాపోతున్నారు. రుద్రభూమి ఉన్న రోడ్డు దాటుకొని వందలాది ఎకరాల పంట పొలాలు ఉన్నాయని వీరంతా ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాల్సి ఉందని స్థానికులు, రుద్రభూమికి వచ్చే వారి సౌకర్యార్థం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వ్యవసాయ అవసరాలకు సంబంధించిన విద్యుత్ స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేసేలా మున్సిపల్ అధికారులు ముందుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
అద్దెకు వాహనము
ప్రకటన నం. eT-BR/WAT-01-2019, తేది. 11.02.2019
₹ 7,93,054.11
₹ 15,900/-
₹ 2,360/-
12.03.2019
http://www.ireps.gov.in
PR-479(J)18-19

# విజయభాను సంపాదకీయం

## దౌత్య చతురతను ప్రదర్శించాలి

జమ్ముకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జైష్ ఎ మహమ్మద్ సంస్థకు చెందిన ఉగ్రవాది ఆత్మాహుతి దాడి జరిపి కనీసం నలభై మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని హతమార్చడం దిగ్భ్రాంతికరం. దాదాపు వంద కిలోల పేలుడు పదార్థాలు గల వాహనంతో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సులోకి దూసుకెళ్లడం ద్వారా ఈ దాడి జరిపాడు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం బుసలు కొడుతున్న గత మూడు దశాబ్దాల కాలంలో ఇంత భీకర దాడి జరిగి భారీ ఎత్తున ప్రాణాలను హరించడం ఇదే మొదటిసారి. ఈ దాడితో దేశం యావత్తూ ఉలిక్కిపడ్డది. పుల్వామా దాడి జరిగిన నేపథ్యంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ తదితరులతో కూడిన ఉన్నతస్థాయి భద్రతా సమావేశం జరిగింది. ఈ దాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని ప్రధాని హెచ్చరించారు. ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న వారిని కూడా వదలబోమని ఆయన స్పష్టంచేశారు. ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఎప్పుడు, ఎక్కడ ఏ విధమైన దాడి చేయాలనే నిర్ణయాధికారం భద్రతా బలగాలకు ఇచ్చామని ప్రధాని మోదీ వెల్లడించారు. మన దేశంలో ఈ విధంగా భద్రతా దళాలకే పూర్తి నిర్ణయాధికారం ఇవ్వడం కొత్త సంప్రదాయమని అని ప్రధాని తెలిపారు. పాకిస్థాన్‌కు 1996 నుంచి ఇస్తున్న వాణిజ్య ప్రాధాన్య హోదాను ఈ దాడి నేపథ్యంలో భారత్ రద్దుచేసింది. ఈ హోదా ఇవ్వడం వల్ల ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్యదేశాల మధ్య తేడాలు చూపించడం ఉండదు. పాకిస్థాన్ ఇప్పటివరకు భారత్‌కు ఈ ప్రాధాన్య హోదాను ఇవ్వలేదు. తాజాగా పుల్వామా దాడి నేపథ్యంలో ఈ హోదాను రద్దుచేయడాన్ని బట్టి భారత్ పాకిస్థాన్ పట్ల ఎంత కఠినంగా వ్యవహరించదలుచుకున్నదో తెలుస్తున్నది.

ప్రపంచదేశాలు పుల్వామా ఘాతుకాన్ని ముక్తకంఠంతో ఖండించాయి. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలు భారత్‌కు సాంత్వన కలిగించే రీతిలో సంఘీభావం ప్రకటించాయి. ఉగ్రవాదులకు ఆశ్ర యం కల్పించడాన్ని వెంటనే నిలిపివేయాలని పాకిస్థాన్‌కు అమెరికా హితవు చెప్పింది. ఈ ఉగ్రవాద దాడిని చైనా పాకిస్థాన్ కూడా ఖండించడం గమనార్హం. ఈ దాడి మూలంగా పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ పై అనుమానాలు కలుగుతున్నాయని అమెరికా నిపుణులు అంటున్నారు. ఉగ్రవాద సంస్థలను కట్టడి చేయవలసిందిగా పాకిస్థాన్‌పై ఒత్తిడి తేవడంలో అమెరికా విఫలమైందని దక్షిణాసియాకు చెందిన సీఐఏ మాజీ విశ్లేషకుడు బ్రూస్ రీడల్ వ్యాఖ్యానించడం గమనార్హం. పాకిస్థాన్‌లోని కొత్త ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఐఎస్ఐని నియంత్రించగలుగుతున్నారా అనే అనుమానాలను కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉగ్రవాద దాడికి పురికొల్పింది, సహకరించింది పాకిస్థాన్ అనే అభిప్రాయం మాత్రం దృఢంగా వ్యక్తమవుతున్నది. కానీ పుల్వామా దాడి వెనుక తమ హస్తం ఉన్నదన్న భారత్ ఆరోపణలను పాకిస్థాన్ ఖండిస్తున్నది. జైష్ ఎ మహమ్మద్ సంస్థను ఐక్యరాజ్యసమితి ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ సంస్థ అధినేత మసూద్ అజర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించి ఆంక్షలు విధించాలన్న భారత్ విజ్ఞప్తిని మాత్రం చైనా అంగీకరించడం లేదు. భద్రతా మండలి సభ్య దేశమైన చైనా చాలాకాలంగా మసూద్ అజర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించకుండా అడ్డుకుంటున్నది. పుల్వామా దాడిని ఖండించిన సందర్భంలో కూడా చైనా తన వైఖరిని మార్చుకోకపోవడం గమనార్హం.

పుల్వామా ఉగ్రవాద దాడిని భారత్ తీవ్రంగా పరిగణించడంలో అసాధారణమేమీ లేదు. ఉగ్రవాద దాడి పట్ల దేశ ప్రజల స్పందన ఉద్వేగభరితంగానే ఉంటుంది. కానీ కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ వ్యవహారసరళి పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూనే, దౌత్య చతురతను ప్రదర్శించాలె. స్థానికంగా, దక్షిణాసియా ప్రాంతంలో పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని తగు వ్యూహాన్ని రూపొందించుకోవాలె. ఆఫ్ఘనిస్థాన్ పరిణామాలు అటు మధ్య ఆసియా ప్రాంతంపై, మరోవైపు పాకిస్థాన్‌పై ఏవిధంగా ఉంటాయో అంచనా వేయాలె. పాకిస్థాన్ రాజకీయ పరిస్థితులను గమనిస్తూ ఉగ్రవాద శక్తులను కట్టడి చేయడానికి అంతర్జాతీయ అభిప్రాయాన్ని కూడగట్టాలె. కశ్మీర్‌లో కొన్నేండ్లుగా పరిస్థితి దిగజారుతున్నది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయాన్ని మనకు అనుకూలంగా కూడగట్టకుండా, ప్రపంచాన్ని ఎంత మెప్పించినా ప్రయోజనం ఉండదు. వాజపేయి హయాంలో, ఇతర సందర్భాల్లో ఇటువంటి చర్యలు సత్ఫలితాలను ఇచ్చా యి. దండోపాయాన్ని మాత్రమే నమ్ముకుంటే, కశ్మీర్ పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉన్న ది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొన్ని శక్తులు ప్రజలను మరింత రెచ్చగొట్టవచ్చు. సరిహద్దుకు ఆవల పొంచి ఉన్న శత్రు మూకలు కూడా కోరుకుంటున్నది ఇదే. పుల్వామా దాడి వెనుక గల కుట్ర ఇదే. ఈ పన్నాగంలో విధానకర్తలు పడిపోకూడదు.

# మహిళా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

## చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు



డ్వాక్రా భవనంకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు

రోలుగుంట : రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్. రాజు అన్నారు. శనివారం మండలం లోని రత్నంపేట, బిబి.పట్నం, వడ్డిప, శరభవరం, కొంతలం, కొవ్వూరు, కె.నాయుడుపాలెం, కంచుగుమ్మల, గుండుబాడు, జగ్గంపేట గ్రామాల్లో పర్యటించి డ్వాక్రా సాధికారిత భవనాలకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో 109 పంచాయతీ లకు రూ.15.44కోట్ల ఈ భవనాలకు మంజూరు అయ్యాయన్నారు. ఒక్కో పంచాయతీకి రూ.14లక్షలతో డ్వాక్రా సాధికార భవనాలు మంజూరు అయ్యాయన్నారు. మహిళలు స్వయం ఉపాధితో వారి భవితకు బాటలు వేసుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలకు మరింత నైపుణ్యాభివృద్ధి కోసం ఈ సాధికార కేంద్రాల్లో ప్రత్యేకంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవల ఇదే గ్రామాల్లో పలు శంకుస్థాపనలు చేసి కొబ్బరికాయలు కొట్టి పార్టీలు మారి ప్రజలను మర్చిపోయారన్నారు. స్థానికంగా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎవరు అభివృద్ధి చేశారో చూసి వచ్చే ఎన్నికల్లో గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గుములూరు చంద్రమౌళి, గండి సింహాద్రి, మాజీ సర్పంచ్ కోలిపల్లి ఈశ్వరరావు, వుండా రమణబాబు, పంచాడ చంద్ర, సుర్ల బాబులునాయుడు, బంటు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# హైందవ చరిత్రలో తొలిసారిగా

## 121 మంది గృహిణులు చేస్తున్న మహారుద్రాభిషేకం

### 5 ప్రపంచ రికార్డులు నమోదు కానున్న అద్భుత ఘట్టం



శ్రీకాకుళం : హైందవ చరిత్రలో ఇంతవరకు ఎక్కడా జరగని మహాక్రతువుకు సిక్కోలు వేదిక కానుంది. వేదాధ్యయనంతో పాటు పెద్ద పెద్ద పూజలు, అభిషేకాలు వేదపండితులే నిర్వహిస్తారు. అలాంటి పరిస్థితుల్లో తొలిసారిగా సాధారణ గృహిణులు వేదం వల్లిస్తూ మహారుద్రాభిషేకాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయి. సుందరసత్సంగం అధ్యక్షుడు పెరుంబూదూరు సూరిబాబు పర్యవేక్షణలో వేదంతో పాటు అభిషేకాలు నిర్వహించే సామర్థ్యాన్ని పొందిన సాధారణ గృహిణులు 121 మంది ఆదివారం శ్రీకాకుళం నగరంలోని టౌన్ హాల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి వేదం వల్లిస్తూ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించనున్నారు.

ఈ నెల 17న ఆదివారం సాయంత్రం శ్రీకాకుళంలోని స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ సమీపంలో ఉన్న టౌన్ హాల్‌లో 6 గంటలకు మహారుద్రాభిషేకాన్ని 121 మంది గృహిణులు నిర్వహించనున్నారు. శ్రీకాకుళంలో పాటు తెలుగు రాష్ట్రాలలో సుందర సత్సంగం, బృందం, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి సత్సంగ ప్రతి నిధులు, శని, ఆదివారాలలో జరగనున్న కార్యక్రమా లలో పాల్గొంటున్నారు. దేశచరిత్రలో సాధారణ గృహిణులు జాతి, కుల, మతంతో సంబంధం లేకుండా వేదాన్ని పఠిస్తూ మహారుద్రాభిషేకాన్ని నిర్వహించడం తొలిసారిగా శ్రీకాకుళంలో జరుగుతోంది. జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ మహా క్రతువును పరిశీలించి ప్రపంచ రికార్డులుగా నమోదు చేసేందుకు వివిధ సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సు, భారత్ వరల్డ్ రికార్డ్సు, ది ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సు, గోల్డ్‌స్టార్ ఇంటర్నేషనల్ రికార్డ్సు ఫోరం ప్రతినిధులు మహిళలు నిర్వహించే మహారుద్రాభిషేకాన్ని పరిశీలిస్తారు.

# మజ్జి రామారావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గణబాబు



పారిశ్రామిక ప్రాంతంలో మంచికి మారు పేరుగా నిలిచి అందరితో స్నేహంగా ఉంటూ మన్ననలను పొందిన మజ్జి రామారావు ఈనెల 3వ తేదీ ఆదివారం స్వర్గస్తులయ్యారు వీరు ఆత్మకు శాంతి కలగాలని శనివారం రామారావు కుమారులు మజ్జి రమేష్ మజ్జి సోమేశ్ ఏర్పాటు చేసిన సంతాప సభకు శ్రద్ధాంజలి తెలుపుతూ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ప్రముఖులు నివాళులర్పించారు ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఇదే తరహాలో వై ఎస్ ఆర్ సి పి నగర అధ్యక్షులు డాక్టర్ మళ్ల విజయ ప్రసాద్ పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు రామారావు చేసిన సేవలు గురించి కొనియాడారు.

మొదటి పేజీ తరువాయి

# మిత్రద్రోహి గంటా



అంగీకరించారు. నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబే మంత్రి గంటాకు ఆదర్శమన్నారు. డబ్బుతో ఏదైనా చేయవచ్చని అనుకుంటే పొరపాటేనని, గంటా గురించి తెలియాలంటే మంత్రి అయ్యన్నపాత్రుడిని అడిగితే సరిపోతుందన్నారు. జిల్లా మంత్రిగా ఉన్న ఆయన ఒక్కరోజు కూడా సమన్వయకమిటీ సమావేశాలకు హాజరు కాలేదని, అలాంటిది తనపై ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. తనపై పోటీ చేసే వ్యక్తి కూడా బాగుండాలని కోరుకునే వ్యక్తిత్వం తనదని ఆయన... దయచేసి మంత్రి గంటా తన జోలికి రావద్దని ఇక నుంచి మీ పని మీరు చేసుకోండి...నా పని నేను చేసుకుంటాను అని అవంతి శ్రీనివాస్ హితవు పలికారు. గంటా లక్ష్యం సీఎం సీటు.. గంటా పై అవంతి తీవ్ర విమర్శలు చేశారు. తాను టిడిపిలో అధికార ప్రతినిధిగా ఉన్నానని.. టీడీపీ అధికార ప్రతినిధి అంటే ప్రతిపక్ష పార్టీని తిట్టడమే పని అని ఆయన అన్నారు. గంటా శ్రీనివాసరావు లక్ష్యం భీమిలి అసెంబ్లీ సీటు కాదని, ఏకంగా అమరావతిలో ముఖ్యమంత్రి కుర్చీ అని వ్యాఖ్యానించారు. గంటాను నమ్మి టీడీపీలోకి వెళ్లినవారిలో చింతలపూడి వెంకటరామయ్య, కన్నబాబుకు టికెట్ లేకుండా చేశారని గుర్తు చేశారు. భీమిలి నియోజకవర్గ ప్రజలను మంత్రి గంటా హీనంగా చూస్తున్నారన్నారు. తానంతట తాను టీడీపీలోకి వెళ్లలేదని, వాళ్లు పిలిస్తేనే వెళ్లానన్న అవంతి శ్రీనివాస్ ...తనకు రెండు లక్షలమంది విద్యార్థుల శక్తి ఉందని అవంతి శ్రీనివాస్ వివరించారు. తన జోలికి వస్తే తాను చాలా విషయాలు బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.



అవంతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మహిళా విభాగం



విశాఖ విమానాశ్రయంలో అవంతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న చొక్కాకుల వెంకటరావు.

# స్మార్ట్ కిడ్స్ ప్లే స్కూల్

## వార్షికోత్సవ సంబరాలు



కంచరపాలెం : స్మార్ట్ కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ సంబరాలు మురళీనగర్ వేములపల్లి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు .ఈ మేరకు నర్సరీ నుండీ 2 వ తరగతి వరకు బాల బాలికలు వేసిన వృత్య ప్రదర్శనలు అందరినీ అలరింప చేశాయి. కార్యక్రమాల ముందు పాఠశాల డైరెక్టర్ .డైరెక్టర్ సాగర్ కుమార్ జ్యోతి ప్రజలన కార్యక్రమంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు .కార్యక్రమం ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ చిన్నపటి నుండి బాలబాలికలకు తమ తల్లిదండ్రులు వారి వారి ప్రతిభను గుర్తించ లన్నారు . అప్పుడే ఆయా రంగాల్లో ప్రతిభ కనబరుస్తారు .తదానంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారివారి సాంస్కృతి సంప్రదాయాల మధ్య వేషాధారణతో అందరినీ అలరించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



**భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో 2019 శాసనసభ పార్లమెంటు ఎన్నికల నిర్వహణ కొరకు విశాఖ నగరంలోని స్వర్ణభారతి స్టేడియంలో శనివారం డీఆర్‌ఓ పర్యవేక్షణలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు సమక్షంలో జివిఎంలు, వివిపిఎటిఎస్ మొదటి ఎల్‌బివిబిఎల్ చెకింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతినిధుతో, ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రతినిధులుగా టీడీపీ అధికారప్రతినిధి సనపల పాండురంగారావు, జిల్లా టీడీపీ కార్యాలయ కో-ఆర్డినేటర్ సెక్రటరీ ఎపిఎం. సత్యనారాయణ, తెలుగు యువత కార్యదర్శి మూలరాము, అధికారులు ఎల్.సత్యనారాయణ, ఎ.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావులు హాజరైనారు.**

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 400 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి వాహనంతో కేడిపేట పోలీసులు

గొలుగొండ : 400 కేజీల గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నామని కేడిపేట ఎస్సై రమేష్ తెలిపారు. శనివారం కేడిపేట అల్లూరి పార్కు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిస్సా రిజిస్ట్రేషన్‌తో ఉన్న వ్యాన్‌ను తనిఖీ చేశామన్నారు. ఈ వ్యాన్‌లో గంజాయి పట్టుబడిందన్నారు. దీంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సిఖంద్‌సింగ్(40), బీహార్ రాష్ట్రానికి చెందిన అవద కిశోర్‌భారతి(40), అశోక్‌యాదవ్(40)లను అదుపులో తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.6110 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.8లక్షలు ఉంటుందని ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్సైలు అప్పారావ, రమణ, హెచ్‌సి రమణరావు, గణేష్ ఉన్నారు.

## క్వారీ రహదారిని
# ఆర్డీవో పరిశీలన

చీడికాడ : మండలంలోని తురువోలు శివారు వీరపురాజుపేట సమీపంలో గల బొడిమెట్ట క్వారీ రహదారికై అనకాపల్లి ఆర్డీవో స్థల పరిశీలన జరిపారు. వీరపురాజుపేట సర్వే నెంబర్ 10లో క్వారీ నిర్మాణానికి పలువురు దరఖాస్తులు చేసుకుని ఒక వ్యక్తి అనుమతి పొందారు. అయితే క్వారీకి వెళ్లేందుకు రహదారి లేకపోవడంతో జూరెడ్డి చెరువులో నుంచి రహదారిని నిర్మించేందుకు అనుమతులు కావాలని కోరగా అనకాపల్లి ఆర్డీవో, చీడికాడ డిప్యూటీ తహశీల్దారు తదితరులు స్థలాన్ని పరిశీలించి చెరువు ఇరిగేషన్ పరిధిలో వుండడంతో ఇరిగేషన్ అధికారులకు నివేదక పంపుతామని వారు అనుమతిస్తే తప్ప రోడ్డు నిర్మాణం జరగదని ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వకపోతే ప్రత్యా మ్నాయ ఏర్పాటు చేయాల్సి వుంటుందని ఆర్డీవో తెలిపారు.

## ఎస్.రాయవరం ఎంపీడీవోగా విజయ్ థామస్

ఎస్.రాయవరం : ఎస్.రాయవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పువ్వాడ విజయ్ థామస్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో స్వరూపారాణికి విజయనగరం జిల్లా బదిలీ అయింది. మండల పరిషత్ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

## ఎస్.రాయవరం తహశీల్దార్‌గా ఎన్.రవిజోసెఫ్

ఎస్.రాయవరం : ఎస్.రాయవరం తహశీల్దార్‌గా ఎస్.రవి జోసెఫ్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కోరాడ వేణుగోపాల్‌కు ఎన్నికల కమిషన్ ఆదేశామ మేరకు బదిలీ జరిగింది. దీంతో శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న రవి జోసెఫ్‌ను నియమించారు.

## విద్యాసంస్థలను మోసం చేసిన
# నిందితులను అరెస్టు చేయాలి

విశాఖపట్నం : సంజీవి మెడికల్, సంజీవి ఐఐటీ అకాడమీ విద్యాసంస్థలను మోసం చేసి 2017 నుంచి 2019 వరకు కోటి ఎనిమిది లక్షల రూపాయలు అక్రమంగా కాజేసిన తన సంస్థలో పనిచేసిన ముగ్గురు వ్యక్తులపై నగర 3 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసులు మరియు ఫోర్జరీ కేసు సెక్షన్ 408, 420, 468, 471, మరియు ఆర్/డబ్ల్యూ 34 ఐపిసిలతో ఎఫ్ఐఆర్ రిజిష్టర్ నమోదు చేసినట్లు సంజీవి విద్యాసంస్థల డైరెక్టర్లు జి.వసంత కుమార్, జి.సురేష్ ప్రసాద్ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. విశాఖలో విఐపిరోడ్డులో 23 సంవత్సరాలుగా మెడికల్, ఐఐటీ విద్యార్థులకు శిక్షణతో ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా తమ సంస్థ తీర్చి దిద్దిందన్నారు. ఈ విద్యాసంస్థలో భారీస్థాయిలో కోట్లాదిరూపాయలు మోసం జరగటం నగర చరిత్రలో మొదటిసారి అని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా స్వామి వారి వార్షికోత్సవ
# కల్యాణ మహోత్సవ వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది సాయి నగర్ వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి , అన్నపూర్ణ దేవి వారి 28 వ వార్షికోత్సవ, కల్యాణ మహోత్సవ వేడుకలు శనివారం ఉదయం (దేవాదాయ ధర్మాదాయ శాఖ) ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు అందుకురి శివాజీ శర్మ వేద మంత్రాల నడుమ వెక్కువ జామునుండి స్వామి వారికి మేలు కొలుపు నగర సంకీర్తన, పంచామృతాభిషేకం, వినాయక పూజలు నిర్వహించి అనంతరం కాశీ విశ్వేశ్వర స్వామి, అన్నపూర్ణ దేవి వారికి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా నిర్వహించి న మహాప్రసాదం (అన్నసమరాధన) వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం తిరువీధి మహోత్సవం, మంగళ హారతి నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలియజేశారు. కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణాధికారి బి.ప్రసాద్ పర్యావేక్షించారు.



**గ్రేటర్ విశాఖ 28వవార్డు, వెంకటేశ్వరమెట్ట దరి పార్టీ కార్యాలయంలో 28వవార్డు అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ దంపతులు 25వ డ్వాక్రా పొదుపు సంఘాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ సెక్రటరీ బి.సత్యవతి, ఆర్‌పి రామలక్ష్మి, వెంకటరత్నం, తదితరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

### ఘనంగా భక్తాంజనేయ ఉత్సవాలు ప్రారంభం

రావికమతం : కొత్తకోట గ్రామంలో శ్రీభక్తాంజనేయ స్వామివారి ఆలయ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ నెల 15 నుంచి 17వరకు ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు సైనికులై....
# పలు స్వచ్ఛంద సంస్థల పిలుపు... అమర జవాన్లకు నివాళి





విజయనగరం : జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జవాన్‌ల పై దాడి అతి హేయమైనదని జిల్లాలో పలు సంఘాల, స్వచ్ఛంధ సంస్థలు వ్యాఖ్యానించాయి. అమర వీరులకు అశృనివాళి అర్పించాయి. శుక్రవారం స్థానిక కోట జంక్షన్ వద్ద జర్నలిస్టులు, విద్యార్థినీ విద్యర్థులు ఆర్ఎస్ఎస్, లోక్‌సత్తా పార్టీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలు వివిధ సంఘాలు కొవ్వొత్తులతో భారీర్యాలీ నిర్వహించాయి. కోట జంక్షన్ నుండి మూడులాంతర్ల వరకు సాగిన ఈ ర్యాలీ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు సైనికుల్లా భరతమాత రక్షణ కోసం పనిచేయాలని అంతా సైనికుల్లా మన దేశాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. వందేమాతం..జైజవాన్ నినాదాలతో కోటప్రాంగణం ధ్వనించింది. ఇందులో పల్లవి విద్యా పాఠశాల విద్యార్థినీ విద్యర్థులు, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, పాత్రికేయులు శివప్రసాద్, ఆర్.ఎస్.పాత్రో, పాత్రో, రాధాకృష్ణ, ఎం.విజయభాస్కర్, బాలు, పంతులు, ఇతర ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.స్థానిక నేషనల్ స్కూల్ విద్యార్థులు జై జవాన్ అక్షరాకృతిలో కూర్చుని అమర్‌రహే .. భారత్ జవాన్లకు అంటూ నినదిస్తూ శనివారం వీరజవాన్లకు ఘననివాళి పలికారు. ఇందులో స్కూల్ డైరక్టర్ బి.రామారావు, ప్రిన్సిపాల్ రాజారావు, అద్యాపకులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి హాకీ సూపర్ లీగ్‌కు
# చంద్రంపాలెం స్కూల్ విద్యార్థులు



మధురవాడ : ఫిబ్రవరి 17 నుంచి 24 వరకు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధారిటీ ఆధ్వర్యంలో గుంటూరులో జరగబోయే హాకీ సూపర్ లీగ్ కు చంద్రంపాలెం స్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సాయ్ విశాఖ, కడప స్పోర్ట్స్ స్కూల్, చిత్తూరు, గుంటూరు,సాయ్ ఇన్కమ్ టాక్స్, ఏపీ పోలీస్ హాకీ టీంలు పాల్గొంనున్నాయని అందులో SAAP విశాఖ జట్టుకు చంద్రంపాలెం విద్యార్థులు సుమంత్, వరహాలు, సునీల్, వెంకటేష్ నాయక్, మోహన్, అభిషేక్ లు ఎంపికైనట్లు శనివారం ఫిసికల్ డైరెక్టర్ పెంతకోటి రాము తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సూపర్ లీగ్ లో బాగా రాణించాలని ప్రధానోపాధ్యాయులు రాజ బాబు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కోచ్ సుదీర్, జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

# దొరికన జేబు దొంగ





విశాఖపట్నం : స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగిన జేబుదొంగతనంలో చోరీ సొత్తును పోలీసులు రికవరీ చేశారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సిఐ ఎస్.శంకరరావు మాట్లాడుతూ ఈ 8న మధ్యాహ్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి డీఆర్ఎం ఆఫీసుకు ఆటోలో వెళ్తున్న శ్రీకాకుళం జిల్లా, పోలాకీ మండలం గొల్లలవలస గ్రామానికి చెందిశ్రీన దీర్ఘాసి సంతోష్‌కుమార్ వద్ద శ్రీనుండి రూ.60వేలును నిందితుడు జేబు కత్తిరించి చోరీ చేశారని చెప్పారు. ఈ నేరానికి సంబంధించి కొబ్బరితోట ప్రాంతానికి చెందిన అలమండ రాంబాబు, కరణం మణికంత, వెంకటేశ్వర థియేటర్ సమీపంలో నివసిస్తున్న దొడ్డి శరత్, కంచరపాలెం ఎఎన్ఆర్ఆర్ నగర్‌కు చెందిన బసవబోయిన వెంకటరావులుగా అనుమానించి విచారణ చేశామన్నారు. ఈ నలుగురు ముద్దాయిలను 11వతేదీన కాంప్లెక్స్ సమీపంలో వున్న ఎల్ఐసి బిల్డింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా వారివద్ద నుంచి రూ.58వేలు రికవరీ చేసినట్లు వెల్లడించారు. ఈ కేసును ఈస్ట్ సబ్‌డివిజన్ తనతో పాటు, టూటౌన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకట భాస్కరరావు, కానిస్టేబుల్స్ వి.శ్రీనివాసరావు, వి.అప్పలరాజు దర్యాప్తు చేశారని తెలిపారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



విశాఖపట్నం : దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించి సమాజంలో మిగతా వారితో ఏ మాత్రం తీసిపోకుండా ఉండాలని కెనరాబ్యాంక్ డివిజనల్ మేనేజర్ నరసింహా రావు తెలిపారు. శనివారం ఏన్‌టిపిసీ, కెనరాబ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో సూర్యాబాగ్ పోలీస్ గ్రౌండ్‌లో దివ్యాంగబాలల (చెవిటి) మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమా లను నిర్వహించడం వల్ల వారిలో ఉన్న ఆత్మస్థైర్యం, మానసికోల్లాసం కలుగుతుంద న్నారు. దివ్యాంగ బాలల (చెవిటి) విద్యాభి వృద్ధికి, సామాజిక పరంగా చైతన్యవంతులను గావించడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం డెఫ్ ఎనేబుల్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ మేళాకు నగరంలోని ఆరు కేంద్రాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్రం తీరు అభినందనీయం



అనకాపల్లి : అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు మీద జనసేన పార్టీ తరపున తాను ప్రధాని కార్యాలయంలో చేసిన ఫిర్యాదుపై కేంద్రం స్పందించిన తీరు అభినందనీయమని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అన్నారు. టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో ఆయన చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 67 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు, యాదవ సంఘం నాయకులు బొట్టా చిన్న యాదవ్ సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా వారు రైతుల కోసం సీతారాం చేస్తున్న పోరాటాన్ని కొనియాడారు. దానిపై స్పందించిన సీతారాం మాట్లాడుతూ టి. వెంకుపాలెం గ్రామ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో దీక్ష చేస్తున్న సమయంలోనే ఎమ్మెల్యే పీలా అవినీతిపై ప్రధాన మంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశామని తెలిపారు. తెలుగు దేశం పార్టీ ఎంపీ అవంతి శ్రీనివాస రావు పార్టీ మారుతూ ఒక ఎమ్మె ల్యేపై అందిన ఫిర్యాదు కారణంగా కేంద్రం చంద్రబాబుతో విబేధించిందంటూ చేసిన వ్యాఖ్యలు గుర్తు చేశారు. ఎంపీ స్పష్టంగా చెప్పకపోయినా ఆ ఫిర్యాదు చేసింది తామే అని, అది కూడా ఎమ్మెల్యే పీలా గోవిందు మీద అనేది ప్రజలకు తెలుసన్నారు. ఈ నేపథ్యంలో తాను జనసేన పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే అని, అది ఏమిటంటే ఇలాంటి దగా కోరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టి. వెంకుపాలెం రైతులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదనే విషయం కూడా ప్రభుత్వం గుర్తించుకోవాలని ఈ సందర్భంగా సీతారాం సూచించారు.

# పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరిన 48వ వార్డు ప్రజలు



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 48 వ వార్డు పరిధిలో గల అశోక్ నగర్ నుంచి పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గణబాబు చొరవతో పోలవరం ప్రాజెక్టు ను సందర్శించుట కు వార్డు అధ్యక్షులు కోరిబిల్లి రాము ఆధ్వర్యంలో శనివారం వార్డ్ లో ఉన్న మహి ళలు పార్టీ నాయకులు బయలుదేరారు అనంతరం వార్డు అధ్యక్షులు రాము మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎన్నో సంవత్సరాలు నుంచి అక్కడ పనులు అంతంత మాత్రంగా ఉండటంతో దీని మీద దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ఎంతో వేగంగా పనులను పూర్తి చేయడం చాలా ఆనందకరమైన విషయం అని ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు రైతులకు ఎంతో మేలని ఇది ఒక్క తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఈ ప్రాజెక్టును చూడడానికి మన ప్రాంతం నుంచి వెళ్ళడం చాలా ఆనందకరమైన విషయం అని ఎంత మంచి అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే గణబాబు కి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం రాము చేతుల మీదుగా బస్సు ముందు జెండా ఊపి పోలవరం బయలుదేరారు ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల ఘాతుకానికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

కొయ్యూరు : జవాన్లపై ఉగ్రవాదులు దాడి చేయడంపై శనివారం సాయంత్రం కొయ్యూరులో రాజకీయాలకు అతీతంగా పలువురు యూత్ సభ్యులు జాతీయ జెండా పట్టుకొని అమర్‌రహే జవాన్ల అంటూ కొవ్వొత్తులర్యాలీచేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు సాగిన బుజ్జిబాబు, గూడెం లక్ష్మణ్, గూడెపు శేషు, ఈరోజు సూర్య, సాయి, గణేష్, జంపా ఉదయ్, బుల్లిబాబులు మాట్లాడుతూ వీరజవాన్‌ల కుటుంబీకులకు దేశం అండగా ఉండాలన్నారు.

# వార్డు నాయకులు ప్రజలకు చేరువ కావలి

## పి.విష్ణు కుమార్ రాజు



కంచరపాలెం : వార్డు నాయకులు ప్రజలకు చేరువ కావలని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు వార్డు నాయకులకు సూచించారు. ఈ మేరకు స్థానిక 40 వార్డు బిజెపి వార్డు నాయకుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని ప్రారంబించిన ఆయన ఈ సందర్భంగా మాట్లడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరువలో అవగాహన కల్పించేవిధంగా వార్డులో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు చేరువలో ఉండి వారికి అవగాహన కల్పించగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వార్డు బిజెపి నాయకుడు కాళ్ళ ఆదిబాబు ఎమ్మెల్యేని సత్కరించారు. అంతకుముందు కార్యలయాన్ని ప్రారంభించిన ఆయన కాశ్మీర్‌లో ఉగ్ర వాదుల దాడిలో అమరులైన వీర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మద్రిపాలెం పరిశర ప్రాంతల్లో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు బిజెపి అధ్యక్షురాలు కె భారతి ,బిజెపి 39 వ వార్డు అద్యక్షుడు సనపల రామకృష్ణ, వార్డు కార్యదర్శి ఎస్.మోహన్ రావు, దళిత మోర్చా వార్డు కార్యదర్శి సి.హెచ్ కళ్యాణి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు .

## ఉగ్రదాడికి నిరసనగా.. విశాఖలో ముస్లీంలు భారీ ర్యాలీ



విశాఖపట్నం: ఉగ్రమూకలను ఏరివేయాలని, పాక్ ఫీచమణచాలని డిమాండ్ చేస్తూ ముస్లీం యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖలోని ముస్లీంలు భారీ నిరసన ర్యాలీ చేపట్లారు. పాకిస్థాన్ ఖబడ్డార్.. ఉగ్రవాదులు ఖబడ్డార్ అంటూ పెద్ద పెట్టున నివాదాలు చేశారు. ఉగ్రదాడిలో అశువులు బాసిన అమర జవాన్లకు అశ్రునివాళులర్పించారు. సర్జికల్ స్ట్రైక్‌తో ఉగ్రవాదుల భరతం పట్టాలని చిన రెహమాన్ డిమాండ్ చేశారు. జవాన్ల త్యాగాలను మరవలేమన్నారు. 130 కోట్ల మంది ప్రజలు జవాన్ల కుటుంబాలకుఅండగా ఉంటారన్నారు. అంతకుముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పైజిల్ రెహమాన్, భారీ సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌తో చింతలపూడి భేటీ



పెదగంట్యాడ : గాజువాక జనసేన నాయకులు గాజువాక ప్రథమ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య విజయవాడ మంగళగిరి పార్టీ ఆఫీసులో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు. ఈ భేటీలో పార్టీ సిద్దాంతాలను గురించి చర్చించారు. గాజువాకలో నిర్వసిస్తున్న జనసేన కుటుం బము కార్యక్రముల వివరాలను పవన్‌కళ్యాణ్‌కు వివరించారు. ఆంధ్ర రాష్ట్రంలోనే గాజువాక నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కంచుకోటగా ఉండేవిధంగా తన రాజకీయ అనుభవంతో చింతలపూడి జెఎస్‌పి ఐడి 12437315 తో గాజువాక నియోజకవర్గం లో ప్రతి ఇంటి ఇంటికి తిరిగి జనసేన పార్టీ మ్యానిఫెస్టోను, పార్టీ సిద్ధాంతాలను జనసేన పార్టీ ఎన్నికల గుర్తు ఆయన గాజుగ్లాసు గుర్తును ప్రజలందరికీ తెలియజేసి వాళ్ళందరితో ఒక్క గాజువాకలోనే సూమరు 58000 జనసేన పార్టీ ప్రాథమిక సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారని ఆయనను జనసేన అధినేత అభినందించారు.

## భీమిలి ఎం.పి.డి.ఓ.గా లోవరాజు



భీమునిపట్నం: స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా లవరాజు బాద్యతలు చేపెట్టారు తూర్పు గోదావరి జిల్లా శంకవరం ఎంపిడిఓగా విదులు నిర్వహించిన ఆయన భీమిలి కీ బదిలి మీద వచ్చారు, ఇంతవరకు ఇక్కడ విదులు నిర్వహించిన కె హరిప్రసాద్ శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం రూరల్ మండలానికి బదిలీ ఆయ్యారు శనివారం భీమిలి ఎం పి.డి ఓ బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఎం.పి.పి.యరబాల.క్రిష్ణవేణి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించారు.

## జవాన్లకు నివాళులర్పిస్తున్న: ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు



ములగాడ: జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడుల్లో సిఆర్పిఎఫ్ సైనికులు 44 మంది మృతి చెందారు వీరి ఆత్మకు శాంతి కలగాలని పారిశ్రామిక ప్రాంతం 47 వార్డు పరిధిలోగల ములగాడ హౌసింగ్ కాలనీ ఉన్న ప్రతిభ స్కూల్లో శనివారం స్కూల్ ప్రిన్సిపాల్ తోనంగి వెంకటరమణి ఆధ్వర్యంలో విద్యార్థులంతా కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తూ జోహార్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణి మాట్లాడుతూ ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉండాలని ఉగ్రవాదులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం చేసే పార్టీలకే పట్టం కడతాం

విశాఖపట్నం: దళితుల హక్కులకు, క్రైస్తువుల సంరక్షణ కల్పించే పార్టీలకే దళిత, దళితక్రిస్టియన్ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డి. జాకబ్ శాస్త్రి స్పష్టంచేశారు. శనివారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం దళిత, దళిత క్రిస్టియన్ చైతన్య వేధిక అధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సామవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల్లో దళితులంటే చిన్న చూపు ఉందన్నారు. క్రైస్తువుల చర్చిలకు సమాధుల నిర్మాణానికి డబ్బులు పడేస్తే వారే ఓటు వేస్తారనే భావన అన్ని రాజకీయ పార్టీలో ఉందని అయితే రానున్న రోజుల్లో ఇటువంటి ఆటలు సాగవన్నారు. తమ హక్కుల సాధనకు ఏ రాజకీయ పార్టీ కృషిచేస్తుందో వారికే తమ ఓటు వేస్తామని తెలిపారు. ఈ విషయాలను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేశామని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాక మరింత ప్రచారం చేస్తామాన్నారు. ఈ సమావేశంలో దళిత, దళిత క్రిస్టియన్ చైతన్య వేదిక ప్రతినిధులు సీహెచ్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సవాల్



గాజువాక : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళలు తెలుగుదేశం పార్టీ మహిళలపై అవాకులు చవాకులు పేలడం టిడిపి మహిళలు తీవ్రంగా ఖండించారు. 50 వార్డు టిడిపి మహిళలు నిర్వహించిన మీడియా సమావేశంలో వార్డ్ మహిళలు పాల్గొని మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రోజా రాణి నిజం తెలుసుకోకుండా మాట్లాడటం అన్యాయమని విమర్శించారు. మంత్రి మంజుల చేసిన సేవా కార్యక్రమాలు రోజా రాణి చేసిన సేవా కార్యక్రమాలు బహిరంగ చర్చకు సిద్ధమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సవాల్ విసిరారు.

# అమరవీరులకు నివాళి




భీమునిపట్నం : జమ్మూ కాశ్మీర్ పుల్వామా లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన భారత జవాన్లకు తెలుగుదేశం పార్టీ భీమునిపట్నం డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో నివాళ్ళుర్పించి. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం నుండి భీమునిపట్నం మెయిన్ రోడ్డు మీదుగా సాగిన ఈ ర్యాలీని ఉద్దేశించి డివిజన్ అద్యక్షులు గంటా. నూకరాజు మాట్లాడుతూ భారత జవాన్లపై ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని ఎదురుగా ఢీకొనలేక దొంగదెబ్బ కొట్టారని ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. సుమారుగా 40 మందికిపైగా వీర మరణం పొందిన జవాన్లకు ఆత్మశాంతి చేకూరాలని, అన్ని విధాలుగా ఆయొక్క రాష్ట్రపభుత్వాలు, కేంద్రప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో భీమునిపట్నం కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, ఊళ్ళ దుర్గారావు, పైడిపల్లి నర్సింగరావు, మట్టా దాసు, చురకల రమణ, రాము, గూడుపురాజు, గాడునంద్, వాసుపల్లి వంశీ, గండిబోయిన పొలిరాజు, దాసరి వేణుగోపాల్, కంచెర్ల కామేష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ స్కూల్‌కు కంప్యూటర్ వితరణ



భీమునిపట్నం: భీమిలి సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 1978-79లో చదివిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు వారు చదివిన పాఠశాలకు ఏదో విధంగా సహాయం చేసి రుణం తీసుకోవాలని ఒకచోట సమావేశం అయ్యారు. అందరూ తమ స్వంత నిధులతో ముప్పయి వేలు విలువ చేసే కంప్యూటర్ ను ప్రధానోపాధ్యాయులు సిస్టర్ దీపకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ప్రతినిధి సంకురు భుక్త జోగారావు మాట్లాడుతూ చదివిన స్కూల్‌కు ఉపయోగ పడే పని చేయాలని మేమంతా అనుకున్నామని అందుకు అందరూ కలిసి కంప్యూటర్ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకపడిన ప్రతిభ గల విద్యార్థినులకు ఒకొక్కరికి వెయ్యి చొప్పున ఆరు గురు విద్యార్థులకు నగదు అందజేశారు. ఈవిధంగా సాయం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తామని వు అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లం రామకృష్ణ,,జార్జి సూర్య కుమార్, రవి పట్నాయక్, శ్రీను,సుజాత, సరోజ,పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 19న రాష్ట్ర తెలుగుయువత సదస్సు

విశాఖపట్నం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుయువతను రాబోయే ఎన్నికలలో చైతన్యపరచి సైనికులవలే కృషి చేసేందుకుగాను రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగు యువత సదస్సులు నిర్వహించడం జరుగుతుందని విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షులు లొడగల కృష్ణ తెలిపారు. శనివారం విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ నెల 18 నుండి 26వ తేదీ వరకు అన్ని జిల్లాలో ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 19వ తేదీ మంగళవారం విశాఖ జిల్లా టిడిపి కార్యాలయంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, ముఖ్య అతిధులుగా విచ్చేస్తారని కావున ఈ సదస్సుకు అర్బన్ జిల్లా తెలుగుయువత కార్యవర్గ సభ్యులు, డివిజన్ తెలుగయువత సభ్యులు పాల్గొని రాబోయే ఎన్నికలలో సైనికులవలె కృషిచేయడానికి సన్నద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పెద్దాపురంలో ఎన్నికల సందడి

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో ఎన్నికల సందడితో ప్రజలలో హడావిడి ప్రారంభమైంది. 17, 18 తేదీలలో ప్రకటించనున్న ఎంఎల్‌సి ఎన్నికలతో పాటు ఈ నెల 25న సాధారణ ఎన్నికలకు ఎన్నికల కమీషన్ నుండి ప్రకటన రానున్నదని వదంతుల నేపథ్యంలో రాజకీయ నాయకులలోను, కార్యకర్తలలోను, ప్రజలలోను పలు శాఖల ప్రభుత్వ అధికారులలో ఎన్నికల సందడి నెలకొంది. ఏ పార్టీ కూడ ఇంతవరకు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో పార్టీల నాయకులలో కార్యకర్తలలో ఆశక్తి కనిపిస్తుంది. ప్రస్తుత పార్టీ ప్రకటించే సంక్షేమ పథకాలు, మానిఫెస్టీలు వైపే ప్రజలు ఆశక్తిని కనబరుస్తు అభ్యర్థుల పేర్లకొరకు ఆతృతతో ఎదురుచూస్తున్నారు.

# ఘంటసాలను అవమానిస్తే సహించం

### - బయోపిక్‌పై ఘంటసాల అభిమానుల హెచ్చరిక



విశాఖపట్నం: గాన గంధర్వుడు ఘంటసాల జీవిత చరిత్రను ఆధారంగా చిత్రీకరించిన ఘంటసాల బయోపిక్‌లో ఘంటసాల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా ఉంటే ఆ చిత్ర విడుదలను అడ్డుకుంటామని ఘంటసాల అభిమానులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఆర్కే బీచ్‌రోడ్డులో ఘంటసాల విగ్రహం వద్ద ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఘంటసాల అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఘంటసాల జీవితంపై ఎవరికి నచ్చినట్టు వారు పుస్తకాలు, డాక్యుమెంటరీ, చిత్రాల రూపంలో ఘంటసాల జీవిత విశేషాలను అవమానకరంగా రూపొందిస్తున్నారని దుయ్యబట్టారు. ఎందరో అగ్ర నటులకు డబ్బింగ్ చెప్తున్న రచయిత ఘంటసాల తనయుడు రత్నకుమార్‌ను సైతం దూరం పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కథానాయకుడు, మహానటి, యాత్ర వంటి గొప్ప వ్యక్తుల బయోపిక్‌లో అగ్ర నటులు నటిస్తే, ఘంటసాల బయోపిక్‌లో గుర్తింపులేని నటీనటులతో చిత్రీకరించి ఘంటసాలను అపవిత్రం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు మల్లిపూడి నాగేశ్వరరావు, బొమ్మిడి సత్యనారాయణ, ఎం.రమణి, బొట్టా వేణు, దండు నాగేశ్వరరావు, పి.శ్యామ్‌సుందర్, వి.శ్రీమన్నారాయణ, సిహెచ్.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు.

# కాకినాడ జి.జి. హెచ్ లో వైరాలహజీ లెబో రెటరీ ప్రారంభం

## అందుబాటులో రానున్న వైరల్ పరీక్షలు

కాకినాడ : కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైరాలజీ ల్యాబ్ ద్వారా వివిధ వైరస్ల మూలంగా సంభవించే అంటు వ్యాధుల పరీక్షలు సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. శనివారంనాడు జిజిహెచ్ లో భారత ప్రభుత్వ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంగరాయ వైద్య కళాశాల మైక్రోబయోలజీ విభాగానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన వైరాలజీ ల్యాబ్ ను కలక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరిత్యాల సమయంలో వైరస్ వలన ప్రబలే అంటు వ్యాధుల నిర్ధారణకు ఈ ల్యాబరేటరీ ఉపయోగపడుతుందని, ఈ ల్యాబ్ ద్వారా రంగరాయ మెడికల్ కాలేజీకు సమీపంలో ఉండే మూడు, నాలుగు జిల్లాలకు కేంద్రంగా ఈ ల్యాబ్ సేవలను అందిస్తుందని అన్నారు. ఈ ల్యాబరేటరీ ద్వారా వైద్యులకు వైద్య ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం తోపాటు ఈ వ్యాధి నిరోధక పరిశోధనలు కూడా చేపడతాయని అన్నారు. గతంలో వైరల్ పరీక్షల కోసం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, ఢిల్లీ, పూణే వంటి సంస్థలకు పరీక్షల కోసం పంపవలసి వచ్చేదని, కాకినాడలో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా ఈ సౌకర్యం ఇక నుండి స్థానికంగానే లభ్యమవుతుదని అన్నారు. ఈ ల్యాబరేటరీ ద్వారా హెపటైటిస్, డెంగ్యూ, మీజిల్స్, రుబెల్లా, రూటా వైరస్, పార్వో వైరస్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ ల్యాబరేటరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 1.73 కోట్లు మంజూరు చేసిందని, దీనిలో వైద్య పరికరాల కోసం 94 లక్షలు, సివిల్ వర్క్స్ కోసం 50 లక్షలు , ల్యాబ్లో పని చేసే స్టాఫ్ కి 24 లక్షలు, 15 ల్యాబ్ కు ప్రభుత్వం మంజూరు చేసిందని కలక్టర్ తెలిపారు. ఈ ల్యాబ్ లో వైరస్ వ్యాధి పరిశోధన పై అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ల్యాబరేటరీని రంగరాయ మెడికల్ కాలేజీ రెండవ సంవత్సరం విద్యార్థిణి డి.శర్వాణీ చే ప్రారంభింపచేసారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యా శాఖ డైరెక్టర్ డా. కె.బాబ్జీ మాట్లాడుతూ ఈ మెడికల్ కాలేజీలో వైరల్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా వైరస్, బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే (కీటక జనిత వ్యాధులు) డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ, చికిన్ గున్యా వంటి జ్వరాలు ఈ ల్యాబ్ డయాగ్నసిస్ చేసి వైద్య సేవలు అందచేయవచ్చన్నారు. త్వరలో స్టేట్ వైరాలజీ ల్యాబ్‌ను గుంటూరులో ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలల్లో డెంగ్యూ, స్వైన్ ఫ్లూ వంటి జ్వరాలకు డయాగ్నసిస్ చేయడం జరుగుతుందన్నారు. రంగరాయ మెడికల్ కాలెజికి ఈ ల్యాబ్ రావడం వలన ఈ వ్యాధులకు డయాగ్నసిస్ చేసి వ్యాధులు నిర్ధారించి తక్షణ వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకోవాలని వైద్య విద్యాశాఖ డైరెక్టర్ బాబ్జి కోరారు. ఈకార్యక్రమంలో వైద్య విద్యాశాఖ డైరెక్టర్ డా.బాబ్జి, జిజి హె చ్ సూపరింటెండెంట్ యం.రాఘవేంద్రరావు, ఆర్ యంసి ప్రిన్సిపల్ డా.ఆర్.మహాలక్ష్మి, మైక్రో బయోలజీ హెచ్ ఓడి, ప్రిన్సిపల్ ఇన్వెస్టి గేటర్ డా. కెఆర్ ఎన్ సూర్య కిరణ్, సి.యస్.ఆర్ ఎంఓ డా. సత్య సుశీలా తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకి వైఎస్ఆర్‌సిపి

పెద్దాపురం: జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన "నవరత్నాలు" పెద్దాపురం నియోజక వర్గంలో గల ప్రతి ఇంటికి తిరి గిప్రజలను స్వయంగా కలుసు కొనే ప్రచారం కొనసాగుతుం దని పెద్దాపురం వైఎస్ఆర్‌సిపి కో ఆర్డినేటర్ దవులూరి దొర బాబు తెలిపారు. నియోజక వర్గంలో 42 గ్రామాలు, 58 వార్డులు, 2 మునిసిపాలిటీలలో గల ప్రజలను కలిసి జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించాలని కోరడం జరిగుతుందని దొరబాబు తెలిపారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు,ఆశలు పెట్టిన నమ్మరని రానున్న ఎన్నికలలో జగన్మోహనరెడ్డిని గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గోలి దొరబాబు, షేక్ రఫీ, షేక్ షబ్బీర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సీపీ బీసీ గర్జనకు ఏర్పాట్లు పూర్తి

## నేడు బీసీలకు సువర్ణ దినం

## బీసీల అభివృద్ధికి జగన్ కట్టుబడి ఉన్నారు

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ



ఏలూరు: బీసీల స్థితిగతులను స్వయంగా తన పాదయాత్ర ద్వారా వైఎస్ జగన్ తెలుసుకున్నారని, వారు అన్ని విధాలా అభివృద్ధి చెందడానికే నేడు బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నారని, నేడు బీసీలకు సువర్ణ దినమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఏలూరులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నేడు జరగబోయే బీసీ గర్జన బహిరంగ సభ ఏర్పాట్లను పార్టీ నేతలు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఆళ్ల నాని, పార్థసారధి, జంగా కృష్ణ మూర్తి, కారుమూరి నాగేశ్వర రావు, మేకా శేషు బాబు తదితరులు పరిశీలించారు.

అనంతరం బొత్స విలేకరులతో మాట్లాడుతూ.. నాడు బీసీలకు మేలు చేసిన మహానేత వైఎస్సార్ అని, ఆయన అడుగుజాడల్లోనే వైఎస్సార్ తనయుడిగా వైఎస్ జగన్ బీసీలకు మరింత మేలు కలిగే నిర్ణయాలు తీసుకుంటారని వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాల ద్వారా వైఎస్సార్, బీసీలకు మేలు చేశారని అన్నారు. బీసీల అభివృద్ధి పట్ల వైఎస్ జగన్ కట్టుబడి ఉన్నారని అన్నారు.

***బీసీలకు బాబు చేసిందేమీ లేదు: పెద్దిరెడ్డి***

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు బీసీలకు ఏమీ మేలు చేయలేదని వైఎస్ఆర్ సీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. నాడు ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు వరకు బీసీలను ఆదుకునే కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదని చెప్పారు.

బీసీలను టీడీపీ ఎప్పుడూ ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుందని తెలిపారు. వైఎస్సార్ కులమతాలకతీతంగా తన పథకాలు అమలు చేశారని, వైఎస్సార్ పథకాలతో ఎక్కువ మేలు జరిగింది బీసీలకేనని వెల్లడించారు.

నేటి సభలో వైఎస్ జగన్ చేయబోయే బీసీ డిక్లరేషన్‌తో బీసీలకు మేలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శరగడం చిన అప్పలనాయుడుకు ఘనస్వాగతం



పెందుర్తి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో ఆయన చేతులమీదుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన శరగడం చిన అప్పలనాయుడు వైఎస్ఆర్ సీపీ అనకా పల్లి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడిగా మొట్టమొదటి సారిగా విశాఖకు చేరుకున్న తరుణంలో నగర వైకాపా శ్రేణులంతా విశాఖ విమానాశ్రయంలో శరగడం చిన అప్పలనాయుడుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా ఉన్న.. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చిన అప్పలనాయుడు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, నాయకులను, పార్టీ కేడర్‌నూ సమన్వయం చేసుకుని అధినేత ఆశయాలకు అనుగుణంగా పని చేస్తారని ఆయన తెలియజేశారు. ఈయనకు స్వాగతం పలికిన వారిలో నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, పెందుర్తి సమన్వయకర్త అదీప్ రాజ్, జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు, అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద్, మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మరియు శరగడం అప్పల నాయుడు అభిమానులు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



# జన్మనిచ్చిన నియోజకవర్గం భీమిలి నియోజకవర్గం

## అవంతీ శ్రీనివాసరావు



భీమునిపట్నం : అనకాపల్లి ఎం.పికి రాజీనామా చేసిన అవంతి శ్రీనివాసరావు తొలిసారిగా భీమిలి వచ్చారు. ముందుగానూకాలమ్మను దర్శించుకున్న ఆయన అనంతరం పాత బస్టాండ్ వద్ద వున్న వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. పాత బస్సు స్టాండ్ వద్ద వైఎస్సార్ పార్టీ కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అసువులు బాసిన సైనికులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు రాజకీయంగా జన్మనిచ్చిన నియోజక వర్గం భీమిలి నియోజకవర్గం గతంలో ఆదరించినట్లే ఇప్పుడు కూడా నన్ను భీమిలి నియోకవర్గ ప్రజలు ఆదరించాలని కోరారు. భీమిలి నియోజకవర్గం అభివృద్ధి కి సేవకు వచ్చాను తప్పించి నాకు ఎలాంటి స్వార్ధం లేదు అని అన్నారు . నాకు నూకాలమ్మ అమ్మవారి అండదండలు నాకు ఎప్పుడూ ఉండాలని కోరారు.భీమిలి నియోజకవర్గం ప్రజలు నేను ప్రజారాజ్యం పార్టీలో వున్నప్పుడు గెలిపించారు అనంతరం కాంగ్రెస్ లోకి వెళ్ళాను ఆదరించారు.ఇప్పుడు నియోజ వర్గం తో పాటు అన్ని నియోజక వర్గాలలో పర్యటించి జగన్ సి.ఎం ని చేయడానికి నేను కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ప్రేమతో వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు వైఎస్సార్ పార్టీ తీర్థం చేసుకున్న ఆయన హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్నారు.

అనంతరం ఆయన సింహాచలం చేరుకుని శ్రీ వరహలక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకున్నారు. మధురవాడ మీదుగా తగరపువలస చేరుకున్న ఆయన జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భీమిలి ప్రయాణయ్యారు ఈ కార్యక్రమంలో ఎం.వి.వి. సత్యనారాయణ,కోలా గురువులు,వేంపాడ శ్రీనివాసరెడ్డి,గరికిన.గౌరీ,భీమిలి నాయకులు ఎస్.కరుణాకరరెడ్డి,వాసుపల్లి కొండబాబు,అల్లిపిల్లి.నరసింగరావు గుండాసు మదు.నాయుడు,చిన్న,అప్పలనరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లీలా మాధవ స్వామి, వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం







మాధవధార : శ్రీ లీలా మాధవ స్వామి, వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం మాధవధార ఆలయాల ఆవరణలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సింహాచల దేవస్థానం ప్రధాన అర్చకుడు విరగవరపు రమణాచార్యులు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

మాధవధార గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం ప్రముఖ కాంట్రాక్టర్ సనపల సత్యనారాయణ దంపతులు విరాళంగా అందించిన రథంపై మాధవధార పురవీధుల గుండా ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం సూపరింటెండెంట్ మహేష్, జివిఎంసి పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ సనపల బంగారు రాజు, టిడిపి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పాండు రంగారావు, శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షుడు భగవతి శ్రీ రామమూర్తి, మాధవస్వామి దేవాలయం అర్చకులు సనపల శ్రీనివాసరావు, సనపల వరహా నరసింహం, సనపల గోవిందరావు, కోరాడ వై. జగ్గునాయుడు, తదితరులు పాల్గొన్నారు.









# రోడ్ల నిర్మాణంపై దృష్టిసారించండి

## 'ఉపాధి' అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



విశాఖపట్నం: జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల అమలు తీరుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 నాటికి ప్రస్తుతం జరుగుతున్న పనులను పూర్తి చేయాలన్నారు. అదే విదంగా ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు . మండలాలలో సి సి రోడ్లు, బిటి రోడ్లు , గ్రావెల్ రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని పంచాయితీ రాజ్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయితీ భవనాలు, అంగనవాడి భవనాలు నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 614 పాఠశాలలకు 2,68,257మీటర్లు ప్రహరీ గోడ నిర్మాణాలకు గాను 10 పాఠశాలలకు సంబందించి 775 మీటర్లు ప్రహరీ గోడ పూర్తి చేయుటపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న గోకులం, మినీ గోకులం నిర్మాణాలను పూర్తి చేయాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్‌ను ఆదేశించారు. అదే విదంగా పశు గ్రాస క్షేత్రాలను పూర్తి చేయాలన్నారు. ఉద్యాన వన శాఖ, గృహ నిర్మాణ శాఖలు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి మల్లిఖార్జున రావు, డి ఆర్ డి ఎ ఎపిడి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు, పంచాయితీరాజ్ అధికారులు మరియు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగాలు మరువలేం

- ప్రతి పౌరుడూ సైనికుడై విజృంభించాలి
- ఇంతటి మారణహోమం ఎప్పుడూ జరగలేదు
- ఇది ప్రభుత్వం, నిఘా సంస్థల వైఫల్యమే
- ఎమ్మెల్యే వాసుపల్లి - గీతం అధినేత శ్రీభరత్ ఆవేదన



విశాఖపట్నం : ఉగ్రపోరులో.. ప్రపంచదేశాలు ఒక్కటవ్వాలి ఇంతటి మారణహిమం ఎపుడు జరగలేదని.. కాశ్మీర్లో ఆశువులు బాసిన వీర జవాన్లపై దాడినుద్దేశించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేషకుమార్ అన్నారు. జవాన్ల చేతులు కట్టేసి.. తూటాలకు బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో.. విశాఖ సాగర తీరంలో.. వీర జవాన్లకు ఘననివాళు లర్పించారు. జవాన్ల సైకత శిల్పాలు, సైకత సమాధుల ముందర పుష్ప గుచ్చాలు ఉంచి ఘన నివాళులర్పించారు. 40మంది జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఎమ్మెల్యే వాసుపల్లి గణేషకుమార్, గీతం విద్యాసంస్థల చైర్మన్ భరత్, విశాఖ ప్రజలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు వీర జవాన్లకు శాల్యూట్ చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ.. ఇది ప్రభుత్వం, నిఘా సంస్థల వైఫల్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జవాన్ల త్యాగాలను మరవలేమన్నారు. ఆ జవాన్ల కుటుంబాలకు 130 కోట్లమంది ప్రజలు అండగా ఉంటారన్నారు. సైన్యానికి.. స్వేచ్ఛనిస్తే.. ఉగ్రవాదుల భరతం పడతారన్నారు. సర్జికల్ స్ట్రైక్‌తో పాకిస్థాన్, ఉగ్రవాదు ల పీచమణుస్తారన్నారు.

ఉగ్రపోరులో ప్రపంచ దేశాలు ఒక్కటవ్వాలని ఆకాంక్షను.. వ్యక్తం చేశారు.

కార్గిల్‌లో చావుదెబ్బ తిన్నా పాక్ బుద్ధి మారలేదన్నారు. అంతర్జా తీయంగా పాక్‌ను ఒంటరి చేయాలన్నారు. ఉగ్రవా దులకు పాక్ స్వర్గధామంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాండు, బుచ్చా రాముురెడ్డి, బొట్టా పరదేశీ యాదవ్, చిన రెహమాన్, పైజుల్ రెహమాన్, మున్నం బాలాజీ, దాసరి దుర్గారెడ్డి, మైలపల్లి శ్రీను, డొకరసిఎం రమణ, యర్రబెల్లి ప్రభాకరరావు, వినయ్, సారిపల్లి సంతోష్ బుచ్చా శ్రీను, హనీప్, జప్తుల్లా, నున్న నాగేంద్ర, రమేష్ కాసారాపు వాసు, కేదారి లక్ష్మీ వాసవీ, సింహాద్రి ప్రసాద్, యర్ర అప్పారావు, సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 132 జి.వో పూర్తిగా రద్దు..

## మంత్రి శ్రావణ్ కుమార్



అరకు : అరకులోయ మండలం స్తానిక సి.ఎ.ఎచ్ పాఠశాల మైదానంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర గిరిజన మరియు ఆరోగ్య శాఖ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో పని ఉపాధ్యాయులకు 132 జి.వో పూర్తిగా రద్దు అయ్యిందని తెలియజేశారు.అయితే ఈ జి.వో కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సెక్రెటరీ గిరిజ శంకర్ దగ్గర కూర్చొని ఫైనన్స్ సెక్రెటరీని పిలిపించి చెప్పడం జరిగింది అప్పుడు వారం రోజుల్లో రద్దు అవవలసిన 132 జి.వో రద్దు చేసి మూడు రోజుల్లో పూర్తి అయ్యింది అన్నారు.అలాగే ఇకా నుండి ఉపాధ్యాయులకు ఎటువంటి కష్టాలు ఉండవు అన్నారు అలాగే నా జీవితానికి ప్రజలు ఒక పుస్తకంగా,ఆల్ ఇన్ వన్ బుక్ గా ఒక గైడ్ గా ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాడేరు ఎం.ఎల్.ఎ గిడ్డి.ఈశ్వరి రాష్ట్ర ఎస్.సి.ఎస్.టి కమిటి సభ్యుడు సివేరి.అబ్రహాం ఉపాధ్యాయ ఎం.ఎల్.సి గాదె.శ్రీనివాస్ అనంతగిరి.జెడ్.పి.టి.సి కొట్యడ.అప్పారావు అరకులోయ జెడ్.పి.టి.సి కూన.వనజ ఎం.పి.పి కె.అరుణకుమారి వైస్.ఎం.పి.పి పొద్దు అమ్మన్న పెదబయలు ఎం.పి.పి ఉమ మహేశ్వార్ రావు గిరిజన సంక్షేమశాఖ డి.డి విజయ్ కుమార్ స్తానిక ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.రామరావు పొద్దు.జగ్గారావు డుంబ్రిగుడ పాఠశాల ఎచ్.ఎం కొండమ్మ బల్లుగుడ పాఠశాల నుండి సుబ్బారావు నోగేలి.అప్పన్న తదితర ఏజెన్సీ ప్రాంతం ఉపాధ్యాయులు పాల్గొని మంత్రిని సన్మానం చేసి డైరీ క్యాలండర్ ఆవిష్కరణ చేశారు.

# భారత్ - ఆస్ట్రేలియా మ్యాచ్‌కు టికెట్ల విక్రయాలు



మధురవాడ : విశాఖ వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఫిబ్రవరి 24న భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగబోవు అంతర్జాతీయ టీ-20 మ్యాచ్‌కు విశేష స్పందన లభిస్తోంది, క్రీడా అభిమా నులు టిక్కెట్ల కోసం బారులు తీరారు, ఈనెల 15 నుంచి ఆఫ్ లైన్‌లో క్రికెట్ స్టేడియంతో పాటు నగరంలోని పలు కేంద్రాలలో 500, 1200, 1600, 2000, 4000, 5000 ధరలు గల టికెట్ల విక్రయాలు ప్రారంభించారు.

శనివారం స్టేడియం వద్ద టిక్కెట్లకోసం క్రికెట్ ప్రేమికులు పోటెత్తారు.

ఇప్పటికే 500, 1200, 1600 ధరలు గల టిక్కెట్ల అమ్ముడైపోయాయని నిర్వాహ కులు తెలిపారు, మరోపక్క మ్యాచ్ కోసం స్టేడియంను సిద్ధం చేస్తున్నారు.



**పూల్వామా ఉగ్రవాద చర్యకు నిరసనగా వీ టీమ్ మరియు లవ్ అండ్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన, జై జవాన్- జై భారత్ నినాదం తో నోవాటెల్ హోటల్ నుండి, పార్క్ హోటల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీ టీమ్ చైర్మన్ వీరుమామ, లవ్ అండ్ రైజ్ ట్రస్ట్ ఫౌండర్ లావణ్య రాకేష్ మరియు అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.**

# ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి



గోపాలపట్నం : ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలు అమలుచేయాలన్నా, ప్రత్యేక హొదా సాధించాలన్నా రాష్ట్ర, కేంద్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పిలుపునిచ్చారు. శనివారం గోపాలపట్నం దరి కుమారి కల్యాణ మండపంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హొదా ఫైల్‌పై సంతకం పెడతానని రాహుల్ గాంధీ తెలియజేశారన్నారు.

రైతులకు, డ్వాక్రా మహిళలకు రెండు లక్షల వరకు రుణమాఫీ, సంవత్సరానికి ఆరు గ్యాస్ సిలిండర్ ఉచితం, వృద్దులకు 3,000 పెన్షన్, ఇంటింటికి కొళాయిలు, చదువుకున్న వారికి ఐదు లక్షలు ఫీజు రియంబర్స్ కల్పిస్తామన్నారు. విశాఖపట్నానికి రైల్వే జోన్ వస్తే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, పరిశ్రమలు పెరుగుతాయన్నారు. ప్రతీ పేదవారికి ఇందిరమ్మ గృహాలు లభిస్తాయని, రోడ్డు, రవాణా, ఉచిత విద్యుత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలకు మెరుగుపడతాయన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో బడుగు బలహీన వర్గం పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కాంగ్రెస్ పార్టీ మహిళా సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి సుధా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, అరకు వేలి నియోజకవర్గం మహిళా కాంగ్రెసు అధ్యక్షురాలు పాచిపెంట శాంతకుమారి, గోవిందరావు, బండారు శ్రీనివాసరావు మరియు అధిక సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# దొంగల ముఠాలు బయలుదేరుతున్నాయి



అమరావతి: ఎన్నికలు సమీపిస్తున్నందున ఏపీలో ఓట్ల కోసం దొంగల ముఠాలు తిరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 20 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, దొంగఓట్లు చేర్చడం కోసం టీడీపీ ప్రత్యేక టీం పనిచేస్తోందని ఆయన ఆరోపిం చారు. దొంగఓట్ల వ్యవహారంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇదివరకే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన గుర్తుచేశారు. సజ్జల రామకృష్ణా రెడ్డి శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తోం దని అన్నారు. చంద్రబాబు పాలన బాగోలేదని సర్వేలో చెప్పిన వారి ఓట్లను తీసివేస్తున్నారని ఆయన ఆరోపించారు. కులం ఆధారంగా ఏ పార్టీకి ఓటు వేస్తారని అడుగుతున్నారని, అది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. బూత్‌కి 50 ఓట్లకు పైగా తొలగిస్తున్నట్లు తనకు అనుమానంగా ఉందని, ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని ఆయన సూచిం చారు. అడ్డదారుల్లో అధికారంలోకి రావడం కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని, డిపాజిట్లు కూడా రావాని తెలిసి ఆయన అలా వెళ్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతులకు 8400 కోట్ల రుణమాఫీ ఇవ్వలేదని, ఇప్పుడు రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా 16వేలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లున్నా ఈ పథకాలను ఎందుకు అమలుచేయ్యలేదని, అవకాశాలు ఉన్నచోట తమ పార్టీలోకి చేరికలు ఉంటాయని సజ్జల రామకృష్ణ రెడ్డి స్పష్టం చేశారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com